మాట విందాం.. చూసింది చెప్పమందాం

'మణమ్మా.. స్కూల్ లోపలగానీ, స్కూల్ బయటగానీ, ఊరు ఇవతలగానీ, ఊరు అవతలగానీ చూసింది చూసినట్టుగా నాన్నకు చెప్పేయాలి' తాజాగా విడుదలైన ఇరుముడి సినిమాలో తండ్రి కూతురుకు చెప్పిన డైలాగు ఇది.

ఇటీవల బోథ్ మండలం కుచులాపూర్‌లోని ఓ ప్రైవేటు స్కూల్ టీచరు నర్సరీ చదువుతున్న నాలుగేళ్ల బాలుడిని చితకబాదిన తీరును చూసిన వారెవరైనా ఇప్పుడు బడికి వెళ్లే పిల్లలకు ఇదే మాట చెప్పాల్సిన అవసరం ఏర్పడుతోంది.

● అనుచిత ప్రవర్తనతో టీచర్లు అభాసుపాలు

అభంశుభం తెలియని నాలుగేళ్ల బాలుడిని చితకబాదిన టీచరమ్మ ఉదంతం కొన్ని ప్రైవేటు బడుల్లోని దాష్టీకానికి అద్దం పట్టింది. సీసీ కెమెరాల పుణ్యమాని సదరు టీచరు అకృత్యం బయటపడింది. అప్పటికే యాజమాన్యం వారు పిల్లాడు కింద పడ్డాడని చిన్నారిపై నెపం నెట్టే ప్రయత్నం చేసినా.. పిల్లాడి రోదన, టీచరు కొట్టిందనే ఆవేదన తల్లిదండ్రులను కదిలించేలా చేసింది. చివరకు టీచరుపై పోలీసులకు ఫిర్యాదు అందడం, ఆమె పరారీలో ఉండటం చర్చనీయాంశంగా మారింది. తాజా ఉదంతం నేపథ్యంలో ప్రైవేటు టీచర్లే కాదు.. కొన్ని ప్రభుత్వ బడుల్లో పలువురి ప్రవర్తన పవిత్ర వృత్తికే కళంకం తెచ్చిపెడుతోంది. -న్యూస్‌టుడే, కలెక్టరేట్

✸ వసతిగృహాలను నిర్వహిస్తున్న ప్రైవేటు యాజమాన్యాలు తల్లిదండ్రులను లోనికి అనుమతించకపోవడంతో లోన ఏం జరుగుతుందో తెలియకుండా పోతోంది. ఫీజుల పేరిట విద్యార్థులను తరగతి గదుల్లో, ప్రార్థన సమయంలో ప్రత్యేకంగా నిలబెడుతూ వారి ఆత్మస్థైర్యం దెబ్బతినేలా వ్యవహరిస్తున్నాయి. ఉపాధ్యాయులపై ఒత్తిడి తెస్తూ విద్యార్థులపై చేయిచేసుకుంటున్నారు.

✸ సర్కారు బడుల్లో ఫిర్యాదుల పెట్టెలు ఏర్పాటు చేసినా ఉపాధ్యాయుల సమక్షంలో కాకుండా తల్లిదండ్రుల సమక్షంలో వాటిని తెరిచి ఫిర్యాదులను చదివితే ఫలితముంటుంది.

జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు బడి ప్రిన్సిపల్ పదో తరగతి విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించిన తీరు ఆయనను ఆ ఉద్యోగం నుంచి తొలగించేలా చేసింది. ఆయన తీరుతో కుటుంబసభ్యులు తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఓ బాలుర గురుకులంలో మహిళా ప్రిన్సిపల్ పదోతరగతి విద్యార్థితో అనైతికంగా ప్రవర్తించడం.. విద్యార్థుల ఆందోళనకు దారితీసింది. విచారణ జరిపి ఆమెపై వేటు వేయాల్సి వచ్చింది.

గత విద్యాసంవత్సరంలో ఒక్క ఆదిలాబాద్ జిల్లాలోనే ఆరుగురు ఉపాధ్యాయులు తమ వెకిలి చేష్టలతో జైలు పాలయ్యారు. మరో ముగ్గురు తాత్కాలిక ఉపాధ్యాయులను శాశ్వతంగా విధుల నుంచి తప్పించారు.

క్రీడా లోకానికి ధ్యాన్‌చంద్ స్ఫూర్తి

క్రీడా జ్యోతి ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ క్రీడా లోకానికి స్ఫూర్తి అని, ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆటల్లో ముందుకు సాగాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఒలింపిక్స్ క్రీడల్లో భారత్ హాకీ జట్టుకు పసిడి పతకాలు రావడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప క్రీడాకారుడని కొనియాడారు. క్రీడల్లో రాణించిన పూర్వ క్రీడాకారులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం క్రీడా జ్యోతి ర్యాలీలో పాల్గొన్నారు. పుర అధ్యక్షురాలు అనూష, కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, జిల్లా యువజన క్రీడల అధికారి ఎ.దయానంద్‌రెడ్డి, డీఎస్‌పీ సిబ్బంది, క్రీడా సంఘాల బాధ్యులు, శిక్షకులు ఉన్నారు.

క్రీడా మైదానం.. పట్టించుకుంటే ప్రాభవం

● నిర్వహణలో నిర్లక్ష్యం

ఈటీవీ-ఆదిలాబాద్: ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని మైదానం నిర్వహణ రోజురోజుకూ దారుణంగా మారుతోంది. రూ.వందల కోట్ల విలువ చేసే మైదానం 18 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఉమ్మడి జిల్లా స్థాయిలో హాకీ, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, లాంగ్ జంప్, హైజంప్ తదితర అథ్లెటిక్స్ సాధన సహా ఉదయం, సాయంత్రం వేళ వేల మంది పరుగు, నడకకు ఇది ఆధారంగా ఉంది. రాష్ట్రస్థాయి క్రీడా పోటీల నిర్వహణకు అన్నివిధాలా అనువుగా ఉంది. కానీ నిర్వహణ అధ్వానంగా ఉంది. మైదానంలో నడక కోసం వృత్తాకారంలో ఉన్న ట్రాక్‌ను గడ్డి ఆవరించింది. విషకీటకాలకు, పాములకు అనువుగా మారుతోంది. ట్రాక్ చుట్టూ వర్షపునీళ్లు వెళ్లిపోయేలా నిర్మించిన డ్రైనేజీ రాళ్ల రప్పలు, చెత్తాచెదారంతో నిండిపోయింది. కనీసం శుభ్రం చేసే దిక్కులేదు. మైదానం మధ్యలోనూ గడ్డి పెరుగుతున్నా పట్టించుకోవటం లేదు. ఇదే ఆవరణను ఆనుకొని క్రీడా పాఠశాల ఉంది. దాదాపుగా 200 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాల వసతిగృహం అడవి మధ్యలో ఉన్నట్లుగా పచ్చిగడ్డితో నిండిపోయింది. ఇటీవల కురిసిన వర్షాలతో నడకకు వీల్లేకుండా మారింది. రూ. 2 కోట్లు వెచ్చిస్తే అద్భుతమైన క్రీడాప్రాంగణంగా తీర్చిదిద్దవచ్చు. వివిధ రకాల క్రీడలకు అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులుగా ఉండే నేతలు, జిల్లా అధికారులు పట్టించుకోకపోవటంతో మైదానం నిరాదరణకు గురవుతోంది.

మైదానంలో ప్రధానట్రాక్ చుట్టూ పిచ్చిమొక్కలు

ప్రోత్సహించాలి: కల్పన్ జివానీ, పాదచారుడు

రాష్ట్రంలోనే గొప్ప మైదానంగా దీనికి పేరుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకుని బాగు చేయిస్తే ప్రజల ఆరోగ్యానికి ఎంతో ఊతం ఇచ్చినట్లు అవుతుంది. క్రీడా పోటీల పేరిట హడావిడి చేస్తారే తప్పితే మైదానాన్ని అసలు పట్టించుకోవటం లేదు. అధికారులు, దాతలు ప్రోత్సహిస్తే మేలు జరుగుతుంది.

✸ ట్రాక్ చుట్టూ అనువుగా ఉన్న స్థలంలో మొక్కలు నాటి ఎప్పటికప్పుడు నీళ్లుపడితే అద్భుతమైన గార్డెన్‌లా మారుతుంది.

✸ క్రీడాకారులు, పాదచారులను ఆకట్టుకునేలా ప్రహరీపై ఆరోగ్యపరమైన మెలకువలు వివరించేలా చిత్రాలను గీయిస్తే బాగుంటుంది.

✸ కిలోమీటరు, 400 మీటర్ల చొప్పున వేర్వేరుగా ఉన్న ట్రాక్‌లను ఎత్తుపల్లాల్లేకుండా మారిస్తే వయోవృద్ధులకు సైతం ఉపయుక్తంగా ఉంటుంది.

✸ ట్రాక్‌ను ఆనుకొని విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేస్తే రాత్రి కూడా క్రీడలు, నడక సాధనకు అవకాశముంది.

✸ మైదానంలోకి వచ్చేందుకు ఉన్న మూడు మార్గాల్లో ఒకేదారి బాగుంది. మిగిలిన హౌసింగ్ బోర్డువైపు, భగత్‌సింగ్ చౌక్‌వైపు పిచ్చిమొక్కలు, అస్తవ్యస్తమైన విద్యుత్తు తీగలతో ప్రమాదకరంగా ఉంది.

టికెట్ల రాజకీయం.. ఇక్కట్లకు కారణం

● కాంగ్రెస్‌లో బయటపడుతున్న నేతల వైరం

ఈటీవీ- ఆదిలాబాద్: ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ నేతల మధ్య అంతర్గతంగా నెలకొన్న వైరం క్రమంగా బయటపడుతోంది. శాసనసభ ఎన్నికల్లో టికెట్లే ప్రామాణికంగా ఇప్పటి నుంచి పార్టీలో పట్టుసాధించాలనే తాపత్రయం గ్రూపు విభేదాలకు కారణమవుతోంది. ప్రధానంగా వివేక్ వెంకటస్వామి- ప్రేమ్‌సాగర్‌రావు మధ్యనే వైరం ఉందనుకుంటే ఇప్పుడు జిల్లాల వారీగా విస్తరించి ఎక్కడికక్కడ నేతలు నువ్వా-నేనా అన్నట్లు వ్యవహరిస్తుండటం పార్టీలో కలకలం సృష్టిస్తోంది. ఇటీవల ఉట్నూరులో జరిగిన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ)లో ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కంది శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ సంజీవరెడ్డి మధ్య విభేదాలు పొడచూపాయి. తాజాగా ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష బాధ్యతల నుంచి నరేశ్ జాదవ్‌ను తప్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం బోథ్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆడె గజేందర్ నేతృత్వంలో కార్యకర్తలు గాంధీ భవన్‌బాట పట్టడం కలకలం రేకెత్తించింది.

ఇప్పటికే ఆదిలాబాద్ ఇన్‌ఛార్జి కంది శ్రీనివాసరెడ్డి వర్గానికి నరేశ్ జాదవ్‌తో పొంతన కుదరటం లేదు. నరేశ్ జాదవ్-ఆడె గజేందర్ ఇద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన నేతలు. పైగా ఇద్దరికిద్దరూ బోథ్ అసెంబ్లీ టికెట్‌పై ఆశతో ఉన్నారు. మరో సామాజిక వర్గానికి చెందిన కంది శ్రీనివాసరెడ్డి- సంజీవరెడ్డి సైతం వచ్చే ఎన్నికల్లో ఆదిలాబాద్‌లో పట్టుసాధించాలనే వ్యూహాత్మకంగా ఉన్నతస్థాయిలో చక్రం తిప్పుతుండటమే ఇరువర్గాల మధ్య వైరానికి కారణంగా కనిపిస్తోంది.

కుమురంభీం జిల్లాలోనూ అంతే. పార్టీ జిల్లా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ఆత్రం సుగుణ వచ్చే ఎన్నికల్లో ఆసిఫాబాద్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయాలనే వ్యూహంతో ముందుకెళ్తుంటే మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు వర్గం వ్యతిరేకిస్తోంది. సుగుణ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ ఎమ్మెల్సీ దండె విఠల్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి శ్యామ్‌నాయక్, జిల్లా మాజీ అధ్యక్షుడు విశ్వప్రసాద్‌ల గ్రూపులు ఏకతాటిపైకి వచ్చాయి. కుమురంభీ జిల్లా కాంగ్రెస్ రాజకీయమంతా కలహాల కుంపటిగా మారింది.

వచ్చే ఎన్నికల్లో నిర్మల్ నుంచి తను లేదా తన కుటుంబ సభ్యుల నుంచి ఒకరిని బరిలో దించాలనే వ్యూహంతో మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పావులు కదుపుతుండటాన్ని శ్రీహరిరావు వర్గం బహిరంగంగానే వ్యతిరేకిస్తోంది. రెండు వర్గాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి సంతృప్తిపర్చటం జిల్లా అధ్యక్షుడిగా ఉన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకు పరీక్షగా మారింది. ఖానాపూర్‌లో తన స్థానానికి ఢోకా లేకుండా చూసుకోవటం కూడా బొజ్జుకు కత్తిమీద సాములా తయారైంది.

రాష్ట్ర మంత్రిగా ఉన్న వివేక్ సహా ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు మంచిర్యాల జిల్లాకే పరిమితం కావటంతో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్‌ను ఏకతాటిపై నడిపించే నాయకత్వం కొరవడింది. ఎవరిష్టం వచ్చినట్లు వారు నడుచుకోవటం, చీటికి, మాటికి పీసీసీకి ఫిర్యాదులు చేసుకోవటం పార్టీ శ్రేణులను అయోమయానికి గురిచేస్తోంది. ప్రస్తుతానికైతే కాంగ్రెస్ రాజకీయమంతా గందరగోళంగా సాగుతోంది

90 శాతం బియ్యం పంపిణీ పూర్తి

● రేపటితో ముగియనున్న మూడు నెలల కోటా గడువు

భీంపూర్, న్యూస్‌టుడే: జిల్లాలో మూడు నెలల కోటా బియ్యం పంపిణీ తుది దశకు చేరుకుంది. మరో రెండు రోజులు గడిస్తే గడువు ముగుస్తుంది. ఈ నేపథ్యంలో జిల్లాలో ఇప్పటికే 90 శాతం మేర పంపిణీ పూర్తి కావడం గమనార్హం. వర్షాకాలం కావడంతో ప్రభుత్వం వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆగస్టుతోపాటు సెప్టెంబరు, అక్టోబరు నెలల కోటాను ఒకేసారి పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ నెల ఒకటో తేదీన జిల్లాలోని 356 చౌకధరల దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ ప్రారంభమైంది. తొలి వారం రోజులు ఆయా దుకాణాలకు బియ్యం చేరుకోవడంలో ఇబ్బందులు తలెత్తినా.. ఆ తర్వాత పంపిణీ ప్రక్రియ జోరందుకుంది. రెండు రోజులు గడువు ఉండటంతో కేవలం 22,201 కుటుంబాలు మాత్రమే బియ్యం తీసుకోవాల్సి ఉందని అధికారవర్గాలు చెబుతున్నాయి.

ఇదీ పరిస్థితి..
- మొత్తం రేషన్‌కార్డు కుటుంబాలు: 2,27,417
- ● ఇప్పటివరకు బియ్యం తీసుకున్నవారు: 2,05,216
- ● ఇంకా తీసుకోని కుటుంబాలు: 22,201
- ● బియ్యం పంపిణీ పూర్తి: 90 శాతం

అందరూ తీసుకున్నారు..
మావల మండలంలోని ఎనిమిది రేషన్ దుకాణాల్లో 100 శాతం బియ్యం పంపిణీ పూర్తయింది. వీటి పరిధిలో 10,206 కుటుంబాలు బియ్యం తీసుకున్నారు. మొత్తం మూడు నెలలకు ఆయా దుకాణాల ద్వారా 1344 మెట్రిక్‌టన్నుల సన్న బియ్యం కార్డుదారులకు పంపిణీ చేయడం విశేషం.

బాధ్యతాయుతంగా పని చేయండి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: మ్యాపింగ్‌కాని, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసులు స్వయంగా కలిసి ఇవ్వాలని కలెక్టర్ రాజర్షిషా బీఎల్‌ఓలను ఆదేశించారు. శనివారం రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. జిల్లా అధికారులతో సమీక్ష ఏర్పాటు చేసి సూచనలు చేశారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు తమ వివరణ ఇచ్చేందుకు వారం రోజుల గడువు ఇవ్వాలని అన్నారు. హియరింగ్ తేదీ, సమయం, తీసుకోవాల్సిన పత్రాలను ఓటర్లకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలన్నారు. అర్హులైన ఓటర్ల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ చిత్రు, ఆర్డీవో జగదీశ్వర్‌రావు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

ఐసీడీఎస్‌లో సమయ పాలన ఏది?

ఉట్నూరు ఐటీడీఏ కార్యాలయంలోని మాతా శిశు సంక్షేమ శాఖ(ఐసీడీఎస్)లో అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించడం లేదని, విధుల నిర్వహణలో వారి ఇష్టారాజ్యం కొనసాగుతోందని కొన్ని రోజులుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రం సమయానికి ముందే కార్యాలయానికి తాళం వేసి సిబ్బంది ఇళ్లకు వెళ్తుండడంతో విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ విషయాన్ని పసిగట్టిన కొందరు ఫొటోలను తీసి ఐటీడీఏ పీవో మంద మకరందుకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై పీవో వారిపై ఆగ్రహించినట్లు సమాచారం. దీనిపై విచారించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని పీవో ప్రకటించారు. ఈ విషయమై 'న్యూస్‌టుడే' సీడీపీవో ఉమాదేవిని ఫోన్‌లో సంప్రదించగా. . ఈ రోజు సిబ్బంది అధికారిక సమయం కంటే కొద్దిసేపు ముందు తాళం వేసి వెళ్లారన్నారు. ఇక మీదట బయోమెట్రిక్ పెట్టి అలా జరగకుండా చూసుకుంటామని చెప్పారు. -న్యూస్‌టుడే, ఉట్నూరు

సమయానికి ముందే తాళం వేసిన ఉట్నూరు ఐటీడీఏలోని ఐసీడీఎస్ కార్యాలయం

నోటీసులు అందుకుని.. ఆధారాలు సమర్పించి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం(సర్) కింద నోటీసులు అందుకున్న వారంతా తహసీల్దారు కార్యాలయాలతో పాటు ఆయా గ్రామాల్లో ఏర్పాటుచేసిన హియరింగ్ కేంద్రాలకు వరుస కడుతున్నారు. తొలుత మ్యాపింగ్ కాని ఓటర్ల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు. ఎన్నికల సంఘం సూచించిన గుర్తింపు కార్డులను తీసుకురమ్మని సూచిస్తూ నిర్ణీత సమయంలో హియరింగ్‌కు హాజరుకావాలని సమయం ఇస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 17,601 మంది ఓటర్లు 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్‌కాని వారిగా తేల్చారు. అందులో ఆదిలాబాద్ పురపాలక పరిధిలో అత్యధికంగా 3 వేలకు పైగా మంది ఉండటంతో రెవెన్యూ గార్డెన్‌తో పాటు తిర్పెల్లి హిందీ హైస్కూల్‌లో పోలింగ్ కేంద్రాల వారీగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. నోటీసులకు అవసరమైన ఆధార పత్రాలను బీఎల్‌ఓలు సహాయ ఎన్నికల అధికారుల సమక్షంలో ఓటర్ల ఫొటోలను, వారిచ్చిన పత్రాలను మొబైల్‌లోని ప్రత్యేక యాప్‌లో పొందుపరుస్తున్నారు. నాలుగు రకాల ఆధారాలు తీసుకురావాలని చెబుతుండటంతో వాటితో ఆయా కేంద్రాలకు ఓటర్లు తమ కుటుంబ సభ్యులతో తరలి వస్తున్నారు. దీంతో ఆయా కేంద్రాలు సందడిగా మారాయి.

హాజరైనట్లుగా ఫొటో తీస్తున్న సిబ్బంది

అడిగిన ఆధారాలు ఇచ్చాం: తోట శ్రీధర్ దంపతులు

ఆదిలాబాద్ పట్టణంలోని రవీంద్రనగర్‌లో నివాసముంటాం. మ్యాపింగ్ కాలేదని నోటీసు వచ్చింది. నిర్ణీత సమయానికి రావాలని సూచించారు. ఆయా ఆధారాలతో కేంద్రానికి వచ్చాం. హియరింగ్‌కు హాజరైనట్లు సంతకాలతో పాటు ఫొటో తీసుకున్నారు.

ఓటు కోల్పోకుండా చర్యలు: -రాజేశ్వరి, ఏఆర్వో

అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ఈ నెలాఖరు వరకు మ్యాపింగ్ కాని వారి నుంచి వివరణలు తీసుకుంటాం. ఆ తర్వాత అనామలీస్ నోటీసులు ఇచ్చి పొరపాట్లను సవరించే దిశగా కార్యాచరణ మొదలు పెడతాం.

రిమ్స్‌లో క్రిటికల్ కేర్ ఎదుట భారీగా బారులుదీరిన దివ్యాంగులు, వారి సహాయకులు

బాధితులు తరలొచ్చి.. బారులు తీరి

ఆదిలాబాద్ వైద్య విభాగం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని రిమ్స్ క్రిటికల్ కేర్ భవనంలో శనివారం నిర్వహించిన సదరం శిబిరానికి భారీ స్పందన లభించింది. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భారీగా దివ్యాంగులు, వారి సహాయకులు తరలివచ్చారు. బయట ఆవరణతో పాటు నమోదు కేంద్రం వద్ద సందడి నెలకొంది. దివ్యాంగులు, వారి సహాయకులు బారులు దీరారు. దాదాపు వెయ్యికి పైగా బాధితులు రావటంతో ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. రిమ్స్ సంచాలకుడు రాఠోడ్ జైసింగ్ శిబిరాన్ని సందర్శించారు. దివ్యాంగుల నమోదుకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందికి ఆయన సూచించారు.

అటు రక్షణ విధులు.. ఇటు శిక్షణ తరగతులు 6లో

పత్తి కొనుగోళ్లకు సన్నద్ధం

● టెండర్లు ఆహ్వానించిన సీసీఐ

ఆదిలాబాద్ వ్యవసాయం, న్యూస్‌టుడే:

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2026-27 సీజన్‌లో పత్తి కొనుగోళ్లకు సంబంధించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) జిన్నింగ్, ప్రెస్సింగ్ టెండర్లను కోరింది. ఈ మేరకు జిల్లాలో 31 కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు 95 జిన్నింగు మిల్లుల్లో బేళ్ల కోసం టెండర్లు ఆహ్వానించింది. గతంలో ధరలతోపాటు ఇతర నిబంధనలతో ఒకే టెండర్ ప్రకటన ఇచ్చేవారు. అలాంటిది ఈ సీజన్‌లో తొలివిడత ధరల ప్రస్తావన లేకుండా ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలంటూ టెండర్ ప్రకటన ఇచ్చింది. ఒకటి, రెండు నెలల్లో క్రయవిక్రయాలు ప్రారంభించే అవకాశం ఉండటంతో వ్యాపారులతోపాటు సీసీఐ పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో ఈ సీజన్‌లో పత్తి సాగు 11.50 లక్షల ఎకరాలకు చేరుకుంది. అధికారుల లెక్కల మేరకు 92 లక్షల క్వింటాళ్ల పత్తి వచ్చే వీలుంది. మద్దతు ధరతో పత్తిని కొనుగోలు చేసే సీసీఐ పత్తిని గింజలు తీసి బేళ్లుగా మార్చి సరఫరా చేయడానికి ఏటా టెండర్లు ఆహ్వానిస్తుంది.

గత ఏడాది సీసీఐ జిల్లాలో 27 కేంద్రాలు ఏర్పాటు చేసి 65 లక్షల క్వింటాళ్లకు పైగా పత్తిని కొనుగోలు చేసింది. ఈ సీజన్‌లో పత్తి క్రయవిక్రయాల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. సాగు పెరిగిన నేపథ్యంలో కేంద్రాలతో పాటు జిన్నింగులను పెంచారు.

31 కేంద్రాలు

జిల్లాలో 18 మార్కెట్‌యార్డుల పరిధిలో 31 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనుంది. కేంద్రాల వారీగా కొనుగోలు చేసే పత్తిని బేళ్లుగా మార్చేందుకు ఏటా జిన్నింగ్‌లను అద్దెకు తీసుకుంటుంది. జిల్లాల వారీగా సాగు, పత్తి దిగుబడుల అంచనాల మేరకు కొనుగోలు కేంద్రాలు, జిన్నింగులు ఏర్పాటు చేస్తున్నారు ఈ సీజన్‌లో 92 జిన్నింగ్‌లు, గిడ్డంగులు, బేళ్ల రవాణాకు వాహనాలు, తాత్కాలిక ఉద్యోగులు తదితర వాటికి కూడా టెండర్లను ఆహ్వానించింది.

1. ఆదిలాబాద్ జిల్లాలో ఆదిలాబాద్‌లో రెండు కేంద్రాలతో పాటు ఇచ్చోడ, గుడిహత్నూర్, ఇంద్రవెల్లి, నార్నూర్, బేల, బోథ్, పొచ్చెర, నేరడిగొండ, సొనాలలో పత్తి కొనుగోళ్లు జరగనున్నాయి
2. కుమురంభీం జిల్లాలో ఆసిఫాబాద్‌లో రెండు కేంద్రాలు రెబ్బెనలో కొండపల్లి, వాంకిడి, జైనూర్, కాగజ్‌నగర్, సిర్పూరు(టి), కౌటాలలో కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు.
3. మంచిర్యాల జిల్లాలో లక్షెట్టిపేట, చెన్నూరు, బెల్లంపల్లి, ఇందారం, కన్నెపల్లి కేంద్రంగా పత్తి కొనుగోళ్లకు చర్యలు తీసుకుంటున్నారు.
4. నిర్మల్ జిల్లాలో నిర్మల్‌లో రెండు కేంద్రాలు, భైంసా, సారంగాపూర్, కుబీర్‌లో కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు

ఇక మహిళా సంఘాల్లో సామాజిక తనిఖీ

ఆదిలాబాద్ గ్రామీణం, అర్బన్ మండలాలల్లోని పలు సంఘాల్లో రూ. 54 లక్షల నిధులు దుర్వినియోగం అయ్యాయి. స్త్రీనిధికి చెల్లించాల్సిన రికవరీ డబ్బులను వీఏవోలు సొంతానికి వాడుకున్నారు. ఇలాంటి చర్యలకు అడ్డుకట్ట పడనుంది.

తలమడుగు, న్యూస్‌టుడే:

మహిళా స్వయం సహాయక సంఘాల్లో సామాజిక తనిఖీ నిర్వహించనున్నారు. అక్రమాలను అరికట్టి జవాబుదారీతనం, నిధుల సద్వినియోగం కోసం తనిఖీలు నిర్వహించాలని పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) నిర్ణయించింది. వీబీజీ రామ్‌జీ పథకం సామాజిక తనిఖీ బృందాలకు ఈ బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే నెలలో జిల్లావ్యాప్తంగా ఆయా సంఘాల్లో విడతల వారీగా సామాజిక తనిఖీలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఎస్‌హెచ్‌జీలకు నిధుల మంజూరు, వాటి ఖర్చు, బ్యాంకుల ద్వారా అందజేసిన రుణాలు రికవరీ తదితర వాటిపై తనిఖీలు జరగనున్నాయి.

జిల్లా వ్యాప్తంగా 20 మండలాల పరిధిలో 11,220 సమాఖ్య సంఘాల్లో 1,26,000 మంది మహిళా సభ్యులు ఉన్నారు. ఏటా బ్యాంకులు, స్త్రీనిధి సమాఖ్యల ద్వారా రూ. కోట్ల రుణాలు అందుతున్నాయి. ఇందులోని కొన్ని సమాఖ్యల్లో నగదు దుర్వినియోగం, సొంతానికి నిధులు వాడుకోవడం, పొదుపు నిధులను బ్యాంకుల్లో జమ చేయకపోవడం వంటివి జరుగుతున్నాయి.

ప్రధానంగా స్త్రీనిధి సమాఖ్య ద్వారా పొందిన నిధుల్లో అక్రమాలు పెరుగుతున్నాయి. విచారణ తర్వాత రికవరీ కావడం లేదు.

జిల్లాలోని పలు మండలాల్లోని కొందరు సీఏలు, సీసీలు మహిళలు చెల్లించిన రుణ కిస్తీ, మరికొందరు వారి వ్యక్తిగత ఖాతాల్లో జమ చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వీటిపై దృష్టిసారించిన సెర్ప్ సంస్థ సామాజిక తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించింది. తనిఖీల ద్వారా కొంత మేర అయినా అవకతవకలు జరగకుండా ఉంటుంది.

కిస్తీలపై ఆరా తీస్తారు..

☛ ఇక్కడ స్వయం సహాయక సంఘాల్లో సామాజిక తనిఖీలు నిర్వహిస్తారు. ఇందులో మహిళలు తీసుకున్న రుణాలు సద్వినియోగం చేసుకుంటున్నారా లేదా అనేది క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలిస్తారు. మహిళల పేరిట బినామీలు ఉండి ఇతర వ్యక్తులు రుణాలను వాడుకుంటున్నారా అని గుర్తిస్తారు. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలతో మహిళలు ఏ పనులు, వ్యాపారాలు చేస్తున్నారో తెలుసుకుంటారు. సదరు మహిళలు బ్యాంకులకు కిస్తీలు సక్రమంగా చెల్లిస్తున్నారా లేదా అని ఆరా తీస్తారు. సంఘం పరిధిలో రుణాల జమ, ఖర్చులను తనిఖీ చేసి పూర్తిస్థాయి నివేదిక వివరాలను ప్రభుత్వానికి అందజేస్తారు.

SREE RAGHAVENDRA
B.Ed & B.P.Ed
COLLEGES, ARMOOR, NIZAMABAD DIST.
Without Entrance Seats available
9440090131
9966962792
9885285343

ఎంట్రెన్స్ లేకున్నా B.Ed.
వాయిదా ఫీజులు
మేనేజ్‌మెంట్ సీట్స్
JN కాలేజి
వేములవాడ
✆: 92469 32088

పంచమ వర్ధంతి

చెరగని చెరునవ్వుతో, ఆత్మస్థైర్యంతో అందరిని పలకరిస్తూ... మానవత్వం, అనురాగంతో మంచికి మారుపేరుగా నిలిచి, మా భవిష్యత్తు కొరకు అహర్నిశలు శ్రమించి, ఆకస్మికంగా మానుండి దూరమై 5 సంవత్సరాలు గడిచినను మీతో పంచుకొన్న ఆ మధురస్మృతులను మేమెన్నటికి మరవలేము. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ... బాధాతప్త హృదయాలతో..
కీ॥శే॥ ముమ్మడి కిష్టన్న గారు
Rtd. PGHM
జననం: 14-03-1951, మరణం: 29-08-2021
రవీంద్రనగర్, ఆదిలాబాద్
భార్య: ముమ్మడి రుక్మిణి
కొడుకులు-కోడళ్ళు: ముమ్మడి వెంకటరమణ-సునీత, ముమ్మడి విద్యాసాగర్-దివ్య
కూతురు-అల్లుడు: శ్రీపాద శ్రీనివాస్-సంతోషిరూప
తమ్ముళ్ళు-మరదళ్ళు: ముమ్మడి స్వామి-విజయ, ముమ్మడి మల్లేష్-శ్రీదేవి, ముమ్మడి రమేష్‌కుమార్-రత్నమాల
మనుమలు, మనుమరాండ్లు: సాయిప్రణయ్, ఆకాష్, సంజన, ఆద్య, విశ్వజ్, ఈశాన్

మధురమే..మధురమే..మధురమే..
ఈ క్షణములు ఇంకా మధురమే..
పదవీ విరమణ శుభాకాంక్షలు
మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు,
మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా!
అయితే వారికి అందించండి అభినందన చందనాలు,
వారి భావి జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ
ఈనాడు ద్వారా వారికి అందించండి పదవీవిరమణ శుభాకాంక్షలు.
మరిన్ని వివరాలకు:
8008709949, 8008709960
8008709946, 9154992560
9121449286, 8008709961



(c) eenadu

సేవల్లో మేటి.. స్వర్ణోత్సవ ఖ్యాతి

● శ్రీరాంపూర్ దశ, దిశను మార్చిన ఎస్సార్పీ-1 గని ● 50 ఏళ్ల వేడుకలకు ముస్తాబు

న్యూస్‌టుడే, శ్రీరాంపూర్ :

ఒకప్పుడు రైతు కూలీలుగా తిండి గింజల కోసం అల్లాడేవారికి బొగ్గు గనులు ఒక వరంగా మారాయి. నాడు సింగరేణి బొగ్గు గనుల్లో కార్మికులుగా చేరిన వారి జీవితాల్లో ఇవి వెలుగులు నింపాయి. శ్రీరాంపూర్ గ్రామాన్ని ఆనుకుని 1976లో తవ్విన ఎస్సార్పీ-1 గని సెప్టెంబరు 2 నాటికి 50 ఏళ్లు పూర్తి చేసుకుని స్వర్ణోత్సవానికి సిద్ధం అవుతోంది.

అప్పటి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించిన శిలాఫలకం

ఎస్సార్పీ-1 గనితో కుగ్రామంగా ఉన్న శ్రీరాంపూర్ ఒక్కసారిగా పారిశ్రామిక ప్రాంతంగా ఎదగడం మొదలైంది. స్థానికులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించింది. కార్మికుల సంఖ్య పెరగడంతో జనాభా క్రమంగా పెరుగుతూ గ్రామం నుంచి పట్టణ స్థాయికి ఎదిగింది. 1995 నాటికి శ్రీరాంపూర్ గనులు విస్తరించిన తాళ్లపల్లి, నస్పూర్ మేజర్ గ్రామ పంచాయతీలను నాలుగు జీపీలుగా విభజించారు. 2018 నాటికి ఇవన్నీ విలీనమై నస్పూర్ పురపాలికగా అవతరించాయి. నస్పూర్ ప్రత్యేక మండలంగా ఆవిర్భవించింది. తర్వాత మంచిర్యాల, నస్పూర్ పురపాలికలు విలీనమై కార్పొరేషన్‌గా ఏర్పడ్డాయి. ఈ క్రమంలో వేలాది కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగాయి. ఇదంతా సింగరేణి బొగ్గు గనుల చలవే. సింగరేణిపై ఆధారపడి అనేక వ్యాపారాలు, విద్యా సంస్థలు, వృత్తివిద్యా కోర్సులు, కళాశాలలు ఆవిర్భవించాయి.

ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన జీఎం శ్రీనివాస్‌తో ఉద్యోగులు

కుగ్రామం నుంచి కార్పొరేషన్ స్థాయికి..

శ్రీరాంపూర్ గ్రామం పక్కనే ఉండటంతో ఆ ఊరి పేరిటే సింగరేణి యాజమాన్యం ఎస్సార్పీ-1 అని గనికి నామకరణం చేసి అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయించింది. శ్రీరాంపూర్ ఏరియా పరిధిలో ఆర్కే-5, 6, 7, 8 లాంటి గనులు అంతకుముందే ఏర్పడినా అవన్నీ రవింద్రఖని పేరుతోనే ఉన్నాయి.

కష్టాలను అధిగమించి..

శ్రీరాంపూర్ ఏరియాలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లో ఎక్కడాలేని విధంగా ఎస్సార్పీ-1 గని అత్యంత గ్రేడియంట్ ఉన్న కిష్టతరమైన గని. 1 ఇన్ 2.5 గ్రేడియంట్ అంటే ఒక అడుగు లోతు 2.5 అడుగులు ఏటవాలు అన్నమాట. ఇతర గనులు కనీసం 3 నుంచి ఆరు అడుగుల గ్రేడియంట్ ఉంటాయి. ఇక్కడ పనిచేయమంటే కత్తిమీద సాము లాంటిది. అలాంటి గనిలో యాజమాన్యం మ్యాన్‌రైడింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడంతోపాటు, ఏమాత్రం సాధ్యం కాదనుకున్న యాంత్రీకరణ ఇక్కడ సుసాధ్యం చేసిన ఘనత అధికారులది. ఎస్డీఎల్ యంత్రాలను ఈ గనిలో ప్రవేశపెట్టారు. ఇక్కడ పనిచేసిన అధికారులు, కార్మికులు అనేక మంది ఉన్నతస్థానాలకు చేరుకున్నవారు ఉన్నారు. భద్రతా పరంగా ఈ గని 5 స్టార్ రేటింగ్ సాధించడం ఇక్కడి ఉద్యోగుల ప్రతిభకు నిదర్శనంగా చెప్పవచ్చు.

ఎంతో మంది జీవితాలను మార్చింది

- ఎం.రామన్న, విశ్రాంత మైనింగ్ సర్దార్

మందమర్రి కేకే-1 గనిలో పనిచేస్తుండగా 1986లో ఎస్సార్పీ-1 గనికి బదిలీపై పంపించారు. అప్పటికి నేను బదిలీ వర్కర్‌గా ఉంటూ, షాట్‌ఫైరర్, మైనింగ్ సర్దార్ పదోన్నతుల కోసం శిక్షణ పొందాను. ఇక్కడికి వచ్చి 1990లో షాట్‌ఫైరర్‌గా పదోన్నతి పొంది, ఆ తర్వాత మైనింగ్ సర్దార్‌గా మరోసారి ఉద్యోగోన్నతి పొందాను. అప్పట్లో పదో తరగతికిపైగా చదివి ఉన్నవారు పదోన్నతుల కోసం కష్టపడి పరీక్షలు రాసినవారు ఎంతో మంది కార్మికుల నుంచి అధికారులుగా, జీఎంలుగా ఎదిగినవారు ఉన్నారు. అధికారులుగా చేరినవారు జీఎంలుగా, డైరెక్టర్ స్థాయికి ఎదిగారు. 2021 ఆగస్టు 31న 60 ఏళ్లు నిండి ఉద్యోగ విరమణ పొందినా, ఎస్సార్పీ-1 గని అంటే కన్నతల్లిలాగే అనిపిస్తుంది.

'ఈ శ్రావణ మాసంలో మీ ఈనాడు పెళ్లిపందిరితో... సంతోషకరమైన పెళ్లిళ్లకు శ్రీకారం!'

నేడు అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగుల అవివాహితులకు ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

కరీంనగర్, న్యూస్‌టుడే : తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు' పెళ్లిపందిరి.నెట్ నేడు అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు అనగా ఆదివారం (30 ఆగస్టు 2026) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు దిగువన పేర్కొన్న వాట్సప్ ఫోన్ నంబర్లకు పంపవచ్చు. మరిన్ని వివరాలకు 83744 45190, 91543 40820 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు.

నోట్: ఈ శ్రావణంలో ప్రతి ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ నమోదుతో

- ఒక నెల ప్రొఫైల్ హైలైటర్(మీ ప్రొఫైల్‌ను ఎక్కువ మంది చూసుకునే అవకాశం)
- అపరిమిత ఎక్స్‌ప్రెస్ ఇంట్రెస్టులు (మీకు నచ్చిన సంబంధాలకు ఆసక్తి తెలియజేసే అవకాశం)

ఆకృతి ఆకట్టుకునేలా.. ప్రదర్శన మెచ్చేలా..

ఇచ్చోడ, న్యూస్‌టుడే: హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు మైదానంలో 'స్పోర్ట్స్ డే' ఆకృతిలో కూర్చొని ఆకట్టుకునేలా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ కిషన్ చౌహాన్ మాట్లాడుతూ క్రీడల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ ప్రతిభ కనబరచాలన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఏకాగ్రత, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని తెలిపారు.

ఇచ్చోడ గిరిజన గురుకుల విద్యార్థుల స్పోర్ట్స్ డే ప్రదర్శన

రాష్ట్రపతితో రక్షాబంధన్ వేడుకల్లో ఏకలవ్య విద్యార్థి

కాగజ్‌నగర్, న్యూస్‌టుడే: పట్టణంలోని సిర్పూర్(టి) ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్) 8వ తరగతి విద్యార్థి హనుమంతు.. శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముతో రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. తాను రూపొందించిన చిత్రాలను రాష్ట్రపతికి అందజేశారు. రాష్ట్రంలోని 23 ఈఎంఆర్ఎస్ పాఠశాలల నుంచి 20 మంది విద్యార్థులు వేడుకల్లో పాల్గొన్నారు. పీజీటీ ఇంగ్లిష్ ఉపాధ్యాయురాలు దర్శిక ఉన్నారు. వేడుకలకు ఎంపికవడంపై ప్రిన్సిపల్ రమేష్‌రావు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రపతితో ఈఎంఆర్ఎస్ విద్యార్థులు

విద్యా ప్రమాణాలను మెరుగుపర్చండి

ఉట్నూరు, న్యూస్‌టుడే : గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని ఐటీడీఏ పీవో మంద మకరందు ఆదేశించారు. ఉట్నూరు పీఎమ్మార్సీలో ఉమ్మడి జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారులు, ఏటీఈవోలతో శనివారం సమీక్ష నిర్వహించారు. ప్రతి విద్యార్థి ఆధార్ కార్డులను అప్‌డేట్ చేయాలన్నారు. సకాలంలో సిలబస్ పూర్తయ్యేలా చూడాలని, ఆహార పట్టిక ప్రకారం భోజనం అందించాలన్నారు. విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టిపెట్టాలని, బాలికల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డీడీ ప్రేమకళ, డీటీడీవో అంబాజీ జాదవ్, ఏపీవో జనరల్ వసంత్‌రావు, ఉపవిద్యాధికారి గోడం చందన్, ఏపీవో పీవీటీజీ ఆత్రం భాస్కర్, ఏసీఎంవో జగన్, జీసీడీవో ఛాయ, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో మంద మకరందు చిత్రంలో అధికారులు

క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

నిర్మల్ అర్బన్, న్యూస్‌టుడే : క్రీడాకారులు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని లక్ష్య సాధన దిశగా ముందుకెళ్లాలని ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డి అన్నారు. శనివారం నిర్మల్‌లోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో అత్యాపత్య రాష్ట్ర స్థాయి జూనియర్స్ విభాగం బాలబాలికల పోటీలు ప్రారంభించారు. తొలుత క్రీడాకారులను పరిచయం చేసుకుని, పోటీలు ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలోని 18 జిల్లాలకు చెందిన జట్ల క్రీడాకారులు హాజరయ్యారు. డాక్టర్ మనోజ్‌కుమార్, ప్రిన్సిపల్ మురాద్‌అలీ, అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి పన్నెల భూమన్న, సంజీవ్, శిక్షకుడు సాయిరాజ్, సంఘ బాధ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మురళీధర్‌రెడ్డి

అటు రక్షణ విధులు.. ఇటు శిక్షణ తరగతులు

● అభినందనీయం కానిస్టేబుల్ కృష్ణ ప్రయత్నం

న్యూస్‌టుడే, మామడ, దస్తూరాబాద్ :

పేదరికం కొందరికి అనేక జీవిత పాఠాలను నేర్పుతుంది. పట్టుదలతో ఉన్నత స్థితికి ఎలా వెళ్లాలో ఓ దారిని చూపిస్తుంది. లక్ష్యం చేరుకున్నాక హమ్మయ్య గట్టెక్కాంలే అని ఊరికే కూర్చోనివ్వదు. మరింత మంది జీవితాలను వెలుగు వైపు తీసుకెళ్లేలా ఉత్తేజ పరుస్తుంది. ఇలానే ఇతరుల విజయం కోసం ప్రయత్నిస్తున్న పోలీసు చౌహాన్ కృష్ణ ప్రస్థానం స్ఫూర్తిదాయకం..

మైదానంలో యువతకు శిక్షణనిస్తున్న కృష్ణ

కష్టాలను అధిగమించి

ఆదిలాబాద్ జిల్లా నార్నూరు మండలం మహాగామ్‌కు చెందిన కృష్ణది వ్యవసాయ కుటుంబం. చదువుకు ఆర్థిక పరిస్థితులు ఇబ్బంది పెట్టాయి. పేదరికాన్ని జయించాలంటే ప్రభుత్వ కొలువు సాధించాలన్న పట్టుదల ఉండేది. గురుకుల, ఆశ్రమ విద్యాలయాల్లో చేరి ఉన్నత విద్యను అందుకున్నారు. ఓయూలో ఎంఏ హిందీ పూర్తి చేశారు. సీఐఎస్ఎఫ్, సివిల్ కానిస్టేబుల్ కొలువులకు ఎంపికయ్యారు. ఆ ప్రయత్నంలో ఎన్నో అనుభవాలు వచ్చాయి. వాటిని ఇతరులకూ వివరిస్తూ ప్రయోజనం చేకూర్చాలంటే రాష్ట్ర పోలీసు శాఖలో చేరితే వీలవుతుందని 2018 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా విధుల్లో చేరారు. యువతలో చైతన్యం తీసుకురావాలంటే హోదా పెద్దదే కానక్కర్లేదని నిరూపిస్తున్నాడు కృష్ణ.

యువత విజేతలవ్వాలని..

దస్తూరాబాద్ పోలీసు స్టేషన్‌లో పనిచేస్తున్న కృష్ణ అందరిలా డ్యూటీ మాత్రమే చేస్తే ఇంతగా చెప్పనవసరం లేదు. కొలువు చేస్తూనే విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస పాఠాలు చెబుతారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి అవసరమైన పుస్తకాలను సమకూరుస్తారు. మైదానంలో గంటల తరబడి పోలీసు ఉద్యోగాలకు సిద్ధమయ్యే వారికి శిక్షణనిస్తారు. గతంలో నిర్మల్, నర్సాపూర్(జి)లోనూ ప్రత్యేకంగా శిబిరాలు ఏర్పాటు చేశారు. ఆయన సూచనలు పాటిస్తూ ఎంతో మంది విజయం సాధించారు. ✦ సోల్జర్స్ అనే వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి వేలాది మందికి విద్యా ఉద్యోగ సమాచారం అందిస్తారు. వారితో జూమ్ మీటింగ్ ఏర్పాటు చేసి సూచనలు చేస్తారు.

✦ 2024లో నర్సాపూర్(జి)లో పనిచేస్తున్నప్పుడు ఆ బడిలో విద్యార్థులకు గురువులా పాఠాలు చెప్పి ఆదర్శంగా నిలిచారు.

✦ వందకు పైగా ప్రభుత్వ పాఠశాలల్లో పరీక్షలకు ముందు విద్యార్థుల్లో ధైర్యం నింపేందుకు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు.

✦ పోలీసు శాఖలో ఉత్తమ సేవ పురస్కారంతో పాటు అనేక రివార్డులు అందుకున్నారు కృష్ణ. ✦ 'మీ విజయం నా సంతోషం' అని యువతను ప్రోత్సహిస్తూ పేదరికాన్ని జయించేందుకు ఆయన చెప్పే సూచనలు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటాయి.

నోట్స్ చాలా ఉపయోగపడ్డాయి

కృష్ణ నిర్వహించే సోల్జర్ వాట్సాప్ గ్రూప్‌లో నేను సభ్యురాలిని. ఐటీబీపీలో ఉద్యోగ ప్రకటన వెలువడిన తర్వాత పరీక్షకు సంబంధించిన చాలా నోట్స్ అందులో పెట్టేవారు. పూర్వ పరీక్ష పేపర్లు సైతం ఎప్పటికప్పుడు పోస్టు చేసేది. అవి నాకు ఎంతో ఉపయోగపడ్డాయి. మోటివేషన్ కోసం మాతో ఎప్పుడూ మాట్లాడటంతో ఆందోళన దూరమయ్యేది. **- శిరీష, ఐటీబీపీ కానిస్టేబుల్(ఉత్తరాఖండ్)బైంసా**

బాసర ఆలయానికి ఎస్బీఐ సహకారం

● ఉచిత ప్రయాణానికి బస్సు ఏర్పాటు

బాసర(ముథోల్), న్యూస్‌టుడే : బాసర అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఎస్బీఐ సీఎస్సార్ కింద బస్సు ఏర్పాటు చేసింది. శనివారం హైదరాబాదులోని ఎస్బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి చేతుల మీదుగా ఆలయ ఇన్‌ఛార్జి ఈఓ అంజనీదేవికి తాళాలు అందజేశారు. అనంతరం వేదపండితులు బస్సుకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ బస్సు రావడంతో రైల్వే స్టేషన్ నుంచి ఆలయానికి, ఆలయం నుంచి గోదావరి, ప్రయాణ ప్రాంగణానికి ఉచితంగా భక్తులను తీసుకెళ్లనున్నట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు ప్రవీణ్‌పాఠక్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు తాళాన్ని ఆలయ అధికారులకు అందజేస్తున్న ఎస్బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి

దరఖాస్తుల ఆహ్వానం

నిర్మల్, ఆసిఫాబాద్, న్యూస్‌టుడే : తెలంగాణ మైనార్టీస్ స్టడీ సర్కిల్, కౌన్సెలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని మైనార్టీ వర్గాలకు చెందిన అర్హులైన అభ్యర్థులకు టీజీపీఎస్సీ గ్రూపు-1, 2, 3, 4 పోటీ పరీక్షలకు ఉచిత ప్రాథమిక జనరల్ స్టడీస్ కోచింగ్ అందించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అల్ప సంఖ్యాకుల సంక్షేమ అధికారి దయానంద్ తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని, వంద మంది అభ్యర్థులకు మాత్రమే అవకాశం ఉందని చెప్పారు. సెప్టెంబరు 1 నుంచి 14 వరకు హైదరాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రాంగణం, ఎంఏఎం క్యాంపస్ తెలంగాణ మైనార్టీస్ స్టడీ సర్కిల్ కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వివరాలకు 040-23236112, 90590 50062 నంబరులో సంప్రదించాలని కోరారు.

గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు

● ఎంపీ గోడం నగేశ్

తాంసి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తోందని, సమస్యలు వివరిస్తే పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ గోడం నగేశ్ అన్నారు. తాంసిలో రూ. 30 లక్షల నిధుల గోదాం నిర్మాణానికి భూమి పూజతో పాటు రూ. 34 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, కల్వర్టులను శనివారం ఆయన ప్రారంభించారు. తాంసిలో నూతనంగా నిర్మించిన మహాలక్ష్మి ఆలయంలో పూజలు చేశారు. స్థానిక వాగు ముంపు ప్రాంతాన్ని పరిశీలించారు. తాంసి-గిరిగామ్ రోడ్డు అధ్వానంగా తయారైందని, మరమ్మతులకు నిధులు కేటాయించాలని అంబుగామ్, వామనగర్ గ్రామాల ప్రజలు ఎంపీకి సమస్యను వివరించారు. తాంసి స్త్రీశక్తి భవనం మరమ్మతులు, తాగునీరు ఇతర వసతులు కల్పించాలని మండల సమైక్య సభ్యులు, ఐకేపీ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. ఆదిలాబాద్ మార్కెట్ ఛైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, తహసీల్దారు గణేష్ రాథోడ్, ఏపీఎం భగవాండ్లు, ఎంపీవో అవినాష్, సర్పంచి సంతోష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాజు, భాజపా మండల అధ్యక్షుడు చంద్రకిరణ్, నాయకులు తదితరులున్నారు.

తాంసిలో గోదాం నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ గోడం నగేశ్

జపాన్ పర్యటనకు రంగయ్య మాస్టారు

కెరమెరి, న్యూస్‌టుడే : తెలంగాణ రాష్ట్ర పాఠశాల టీచర్స్ ఎక్స్‌పోజర్ విజిట్, ఎడ్యుకేషన్ ఎక్ఛేంజ్ కార్యక్రమంలో భాగంగా కుమురంభీం జిల్లా కెరమెరి మండలంలోని సావర్‌ఖేడ ప్రధానోపాధ్యాయుడు కేడర్ల రంగయ్య జపాన్ పర్యటనకు ఎంపికయ్యారు. మొదటగా రాష్ట్రంలో 29 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేయగా.. శనివారం ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. సెప్టెంబర్ 5-12 వరకు జపాన్‌లో పర్యటన చేయనున్నారు. ఎంపికపై మండల విద్యాధికారి ఆడే ప్రకాష్ అభినందించారు.

కేడర్ల రంగయ్య

డీసీసీ అధ్యక్షుడిపై ఫిర్యాదు

నేరడిగొండ, న్యూస్‌టుడే: ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు నరేశ్ జాదవ్ వ్యవహారశైలిని నిరసిస్తూ బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఆడే గజేందర్ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు శనివారం హైదరాబాద్‌లో ఫిర్యాదు చేశారు. నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో ఆడే గజేందర్‌తో కలిసి హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌కు తరలివెళ్లారు. జిల్లాలో నరేశ్ జాదవ్ పార్టీలో అనుసరిస్తున్న ఏకపక్ష ధోరణి గురించి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు వివరించినట్లు ఆడే గజేందర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో పార్టీని నమ్ముకుని బతుకుతున్న వారి ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు.

డీసీసీ అధ్యక్షుడు నరేశ్‌జాదవ్‌పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు వివరిస్తున్న ఆడే గజేందర్

పాము కాటుతో రైతు మృతి

తానూరు(బైంసా), న్యూస్‌టుడే : పొలంలో పంటను కాపాడుకునేందుకు పురుగుమందు పిచికారీ చేస్తున్న రైతును పాము కాటు రూపంలో మృత్యువు కబళించింది. కుటుంబీకులు, ఎస్సై షేక్ జుబేర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తొండాల గ్రామానికి చెందిన సాయిబు(45) గురువారం తన పొలంలో పురుగు మందు పిచికారీ చేస్తున్నాడు. ఈ క్రమంలో పాము కాటు వేయడంతో అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబీకులు హుటాహుటిన చికిత్స నిమిత్తం మహారాష్ట్రలోని ధర్మాబాద్‌కు తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో నిజామాబాద్‌లోని ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. భార్య పీరన్‌బాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

సాయిబు

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

ఫ్రీ లాంచింగ్ ప్రొడక్ట్ బేసిడ్ ఇన్వెస్ట్‌మెంట్, బైనారి బిజినెస్ కాన్సెప్ట్ స్త్రీ/పు. నిరుద్యోగులు, MLM, మార్కెటింగ్ లీడర్స్ లక్షల్లో వీక్లీటీమ్ సంపాదన. ✆ 7013203996.

FINANCIAL SERVICES

లేక్ల్యాండ్ కంపెనీ - అన్నిలోన్లు ప్రాపర్టీ LAP, బిజినెస్, వ్యవసాయ, టేకోవర్ పర్సనల్, గ్రూప్ లోన్లు @ 7% వడ్డీ. ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్. 8961920779

Book Your 5 Lines Classified Advertisement for
B & W Rs. 300/- Only
Colour Rs. 350/- Only
GST 5% Applicable in Classifieds on any day
For further details Contact:
Adilabad:
80087 09949
90005 66042

REAL ESTATE

బ్యాంక్ సీజ్ చేసిన ఓపెన్ ప్లాట్స్ మరియు ఇండివిడ్యువల్ హౌసెస్ అమ్మకానికి కలవు. ఆసక్తి కలవారు సంప్ర॥ 88860 68456 (శ్యామ్).

LAND FOR SALE

Tamilnadu Arunachala (Tiruvannamalai) 5.87 Acres Sale. Suitable for Ashrams, Institution, Farm Houses. ✆ 9840651404.

MANGO FARM for sale
12.5 Acres,
RTC Bus Route Road,
Near SIDDIPET- MUSTABAD "T" JUNCTION,
WITH 3 BORE WELLS.
TOTAL FENCING
PH:9391515600

PLOT FOR SALE

ప్లాట్ అమ్మబడును. శ్రీశ్రీనగర్, మంచిర్యాల 200 చ.గజాలు (30X60) తూర్పు ఫేసింగ్ 30 ఫీట్ల రోడ్. సెల్: 79890 33921.

JOBS

Staff Required for CCTV Cameras Installation & Servicing in Mancherial. Lorven I Zone CCTV Cameras. Cell: 94404 84878.

మంచిర్యాలలో త్వరలో ప్రారంభం కాబోతున్న షాపింగ్ మాల్‌లో పనిచేయుటకు సేల్స్ బాయ్స్, సేల్స్ గర్ల్స్, సిస్టం ఆపరేటర్స్ కావలెను. సెల్: 83090 34069.

హైదరాబాద్ సిటీలో బ్రాహ్మణ కుటుంబానికి వంట చేయడానికి బ్రాహ్మణ స్త్రీలు కావలెను. జీ॥ 25K-30K, భోజనము + వసతి కల్పించబడును. వెంటనే ✆ 9866252220

ఆర్య డిజిటల్స్ - తిరుపతి నందు పనిచేయుటకు గ్రాఫిక్ డిజైనర్స్ (ఫోటోషాప్, కోరల్ డ్రా తెలిసినవారు), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 86880 56789.

Exp. ఆయాలు / వార్డ్ బాయ్స్ నర్సులు కావలెను. జీతం: 21000/-నుండి 30,000/- వరకు ఇవ్వబడును. Hyd లో. Ph: 8096770770/ 9985601234.

WANTED
వందేభారత్ DEVELOPER'S
5-Crores Club లో జాయిన్ అవ్వడానికి హైదరాబాద్‌లో ఉన్న రియల్ ఎస్టేట్ సంస్థ మార్కెటింగ్ సిబ్బందిని ఆహ్వానిస్తుంది
Fortuner Car, Villa, 1 Kg Gold
2 year's Time
✆ 77991 60000

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80087 09949
90005 66042
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11479

WANTED
హైదరాబాద్ లోని ఇబ్రహీంపట్నం దగ్గరలో ఉన్న మా ఫామ్ ల్యాండ్ లో రెండు కుటుంబాలు ఉన్నాయి. వారు వివిధ రకాల పనులు చేస్తుంటారు.
ఆ కుటుంబాలు చేసే పనులు సూపర్‌వైజు చేయడానికి ఒక ఇంచార్జ్ కావాలి.
నెలకు జీతము 30,000.
వయస్సు 25 నుండి 40 సం॥ లు,
అర్హత - ఇంటర్మీడియట్.
ఏదైనా రంగంలో ఇంచార్జ్ కానీ సూపర్‌వైజర్ గా కానీ పనిచేసిన అనుభవం ఉండాలి.
ఇంటర్వ్యూ తేదీలు 31-08-26, 01-09-26 & 02-09-26, టైమింగ్స్ : ఉ. 10 నుండి 6 సా.
ఇంటర్వ్యూ కొరకు ఫోటోలు తీసుకొని రాగలరు.
సంప్రదించండి :
కామినేని హాస్పిటల్ దగ్గర, సూర్యోదయ కాలనీ, L.B.నగర్, హైదరాబాద్. Ph. 7842226933.
Mail : hradmin@sribalajiads.in

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

బాలుడిని చితకబాదిన ఘటనపై విచారణ

బోథ్, న్యూస్‌టుడే: బోథ్ మండలం కుచులాపూర్ శివారులోని వేదం పాఠశాలలో నర్సరీ చదువుతున్న బాలుడిని టీచర్ చితకబాదిన ఘటనపై శనివారం ఎంఈవో మహమ్మద్ హుస్సేన్ విచారణ జరిపారు. బాలుడి తల్లిదండ్రులతో మాట్లాడారు. పాఠశాలలో చోటుచేసుకున్న ఘటనపై ప్రిన్సిపల్ సంతోష్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. షోకాజ్ నోటీసు జారీ చేశారు. సమగ్ర విచారణ నివేదికను డీఈవో అందజేస్తానని ఎంఈవో పేర్కొన్నారు.

1098కు సమాచారం అందించాలి

బోథ్ మండలంలోని వేదం పాఠశాలలో శనివారం బాలల సంరక్షణ కమిటీ సభ్యులు పర్యటించారు. విద్యార్థులు సమస్యలుంటే 1098కు సమాచారం అందించాలన్నారు. బాలుడిని టీచర్ చితకబాదిన ఘటనపై జిల్లా అధికారులకు నివేదిక అందజేస్తామన్నారు. జిల్లా కోఆర్డినేటర్ సతీష్ పాల్గొన్నారు.

బోథ్‌లోని వేదం పాఠశాలలో బాలుడి తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఈవో మహమ్మద్ హుస్సేన్

మార్కుల కేటాయింపులో పారదర్శకత

● ప్రభుత్వ పాఠశాలల మూల్యాంకనంలో నూతన విధానం

న్యూస్‌టుడే, నిర్మల్ పట్టణం :

ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఏ- 1, 2 పరీక్షలకు సంబంధించిన సమాధానపత్రాలను ఇదివరకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులే మూల్యాంకనం చేసి మార్కులు కేటాయించేవారు. ఇకపై ఆ పరిస్థితి ఉండదు. ఎక్స్‌టర్నల్ ఎవాల్యుయేషన్ సిస్టం పేరిట కొత్త విధానానికి రూపకల్పన చేశారు. తాజాగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ విద్యా సంవత్సరం నుంచే ఇది అమల్లోకి రానుంది. మార్కుల కేటాయింపులో పారదర్శకత, మూల్యాంకనంలో జవాబుదారీతనం పెంపొందించేందుకు ఇది దోహదపడనుంది.

ఏం చేస్తారంటే

☛ పరీక్షలు ఎప్పటిలాగే ఆయా పాఠశాలల్లో జరుగుతాయి. పరీక్ష పూర్తవగానే సమాధాన పత్రాలను ప్రధానోపాధ్యాయుడు స్థానిక ఎమ్మార్సీ కేంద్రంలో మండల విద్యాధికారికి అప్పగిస్తారు.

☛ వీటిని అదే మండలానికి చెందిన ఇతర ఉపాధ్యాయులు మూల్యాంకనం చేస్తారు. ఇందుకోసం ప్రత్యేకంగా మండలానికి ఒక మూల్యాంకన కేంద్రం ఏర్పాటు చేస్తారు. సొంత పాఠశాలకు చెందిన జవాబు పత్రాలను దిద్దడానికి, మార్కులు వేయడానికి ఆస్కారముండదు.

☛ 3-5 రోజుల్లో మూల్యాంకనం పూర్తిచేయాలి. మార్కుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి.

☛ ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిలో ఒక్కో సమాధానపత్రానికి రూ.2, ఉన్నత తరగతులకు రూ.3 చొప్పున పారితోషికంగా చెల్లిస్తారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విద్యార్థులు, వారు రాసే పరీక్షలు చొప్పున మూల్యాంకనానికి కేటాయించిన నిధుల వివరాలు..

జిల్లా	మండలాలు	మొత్తం పాఠశాలలు	విద్యార్థులు	కేటాయించిన నిధులు (రూ.లలో)
ఆదిలాబాద్	21	693	49,389	16,82,906
కుమురం భీం	15	704	34,648	11,52,028
మంచిర్యాల	18	709	35,441	13,01,784
నిర్మల్	19	713	40,696	14,60,366

బాధ్యతలు ఇలా..

✦ పరీక్షలు నిర్వహించడం, జవాబుపత్రాలు సేకరించడం, హాజరుతో వాటిని సరిపోల్చడం, తరగతి, సబ్జెక్టు వారీగా సమాధానపత్రాలు ఏర్పాటు చేయడం, వాటిని జాగ్రత్తగా సీల్‌చేసి, గుర్తింపు వివరాలను కవర్‌పై నమోదుచేయడం, ఎమ్మార్సీలో అప్పగించడం ప్రధానోపాధ్యాయుడి విధి.

✦ పాఠశాలల నుంచి వచ్చే సీల్డ్ కవర్లను స్వీకరించడం, వాటిని సరిచూసుకోవడం, రసీదు ఇవ్వడం, రిసిప్ట్ రిజిస్టర్ నిర్వహించడం, సమాధానపత్రాలు జాగ్రత్తగా భద్రపర్చడం, సీల్ జాగ్రత్తగా ఉందో లేదో చూడటం, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత తరగతుల వారీగా మూల్యాంకన బాధ్యులను నియమించడం, ఆన్‌లైన్ నమోదు సకాలంలో జరిగేలా చూడటం మండల విద్యాధికారి బాధ్యత.

✦ జిల్లా విద్యాధికారి ప్రగతిని పర్యవేక్షించి మండలాల వారీగా సమీక్షించాలి.

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

ఆదిలాబాద్: 91541 18155, తలమడుగు: 9989120742
బోథ్: 91548 46671, ఉట్నూరు: 94410 86640

? గేర్జం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పిచ్చి మొక్కలు పెరిగాయి. వాటిని తొలగించండి.
- విద్యార్థుల తల్లిదండ్రులు, గేర్జం. ఇచ్చోడ, న్యూస్‌టుడే

✔ పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తాం.
- జాదవ్ దేవిచంద్, ప్రధానోపాధ్యాయుడు, గేర్జం

పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు

సిరికొండ, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని రిమ్మ మాజీ సర్పంచి పెందూర్ అనిల్ రూ.30 వేల తన సొంత ఖర్చులతో ఆరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ ఉపేందర్ హాజరై అనిల్‌తో కలిసి సీసీ కెమెరాలను శనివారం ప్రారంభించారు. పాఠశాలలో భద్రతా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఏఎస్ఐ దేవిదాస్, రాధాబాయి, సునిల్, శంకర్, రామారావు, ఇమామ్, ఆలం, మాజీ సర్పంచి బషీర్, పెంట గంగాధర్, బాలాజీ, మహేందర్, భగవంతరావు, వెంకటేష్, జుగాదిరావు, హీరామన్, కిరణ్, దుందిరావు, శ్రీనివాస్, భీమన్న, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న తహసీల్దారు ఉపేందర్, మాజీ సర్పంచి అనిల్

నకిలీ నంబరు ప్లేటు అమర్చిన వ్యక్తి అరెస్టు

ఆదిలాబాద్ నేర విభాగం, న్యూస్‌టుడే: నకిలీ నంబరు ప్లేటుతో వాహనం నడుపుతున్న వ్యక్తిపై శనివారం కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ సీఐ బి.సునీల్‌కుమార్ తెలిపారు. కోలీపురకు చెందిన తోట రాజేంద్రప్రసాద్ తన ద్విచక్ర వాహనానికి రిజిస్ట్రేషన్ చేయించకుండా టీఎస్01 ఏఈ1611 అనే నకిలీ నంబరును అమర్చినట్లు వాహన తనిఖీల్లో గుర్తించామన్నారు. దీంతో వాహనాన్ని స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు.

డబ్బులు తక్కువ ఇచ్చారంటూ పింఛను కాజేత

ఆదిలాబాద్ నేర విభాగం, న్యూస్‌టుడే: పింఛను డబ్బులు బ్యాంకు వారు తక్కువ ఇచ్చారని నమ్మించి వృద్ధురాలు బ్యాంకు నుంచి తీసుకున్న నగదులో రూ.2 వేలు కాజేసిన ఘటన వెలుగు చూసింది. వన్‌టౌన్ సీఐ బి.సునీల్ కుమార్ తెలిపిన వివరాల మేరకు.. ఈ నెల 24న అనుకుంట గ్రామానికి చెందిన వృద్ధురాలు తొడసం లక్ష్మి(65) తన పింఛను డబ్బులు రూ.2 వేలను వినాయక్ కూడలిలోని గ్రామీణ బ్యాంకు నుంచి తీసుకుంది. అనంతరం వస్తువులు కొనుగోలు చేయటానికి నడిచి వెళ్తుండగా ఇంద్రవెల్లి మండలం భీంనగర్‌కు చెందిన అందహారె అనిల్ ఆమెను వెంబడిస్తూ మాటల్లో పెట్టాడు. పింఛను తీసుకున్న విషయం తెలుసుకొని వాస్తవంగా రూ.4వేల పింఛను రావాల్సి ఉండగా బ్యాంకు వారు రూ.2వేలు మాత్రమే ఇచ్చారంటూ మాయమాటలతో నమ్మించాడు. బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడి రూ.4వేలు తీసుకొస్తానని చెప్పి ఆమె వద్ద ఉన్న రూ.రెండు వేలు తీసుకొని విద్యార్థి కళాశాల వద్ద వృద్ధురాలిని కూర్చోబెట్టి వెళ్లి పోయాడు. సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుడిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై నిరసనలు

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే: కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో అన్ని రకాలుగా విఫలమైందని భారాస జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న విమర్శించారు. ప్రభుత్వం వైఫల్యాలపై నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు పట్టణంలోని జిల్లా కార్యాలయంలో శనివారం నిర్వహించిన పట్టణ, మండల ముఖ్యనేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతుబంధు, రైతు బీమా, ఎరువుల ధర, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఫీజు రీయింబర్స్‌మెంట్, యువత సమస్యలు, తదితర అన్ని అంశాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని దుయ్యబుట్టారు. హామీలను అమలు చేసే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటానికి సిద్ధం కావాలని ఆయన సూచించారు. సమావేశంలో భారాస నాయకులు అజయ్, సలీం, లింగారెడ్డి, ప్రమోద్‌రెడ్డి, వసంత్, దమ్మపాల్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

ఆదిలాబాద్ నేర విభాగం, న్యూస్‌టుడే: పట్టణంలోని సంజయ్‌నగర్‌కు చెందిన ఓ యువకుడు అదృశ్యమైనట్లు ఎస్ఐ అఖిల్ కేసు నమోదు చేశారని టూటౌన్ సీఐ నాగరాజు తెలిపారు. ఈ నెల 26న ఉదయం ఇంట్లో గొడవ పడి తిరిగి రాలేదన్నారు.

పోలీసుల అదుపులో గంజాయి తాగుతున్న వ్యక్తులు

గుడిహత్నూర్(భుక్తాపూర్): మండల కేంద్రంలోని జవహర్‌నగర్ పాత పెట్రోల్ పంపు వద్ద గంజాయి తాగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. వారిని గుడిహత్నూర్‌కు చెందిన జాదవ్ కృష్ణ, సీతాగొంది గ్రామానికి చెందిన ముక్త నితిన్‌గా గుర్తించారు. ఇద్దరికి డ్రగ్ స్క్రీనింగ్ పరీక్ష చేయగా.. గంజాయి పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దీక్షా శిబిరాన్ని సందర్శించి.. సంఘీభావం తెలిపి

ఎదులాపురం, న్యూస్‌టుడే: సీసీఐ పునరుద్ధరించాలని భారాస 2014 నుంచే ఉద్యమాలు చేస్తోందని, దీనికి ప్రస్తుత ఎంపీ గోడం నగేశ్ ప్రత్యక్ష సాక్షి అని మాజీ మంత్రి జోగు రామన్న వెల్లడించారు. సిమెంటు పరిశ్రమ పునః ప్రారంభించాలని సీసీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం నాటికి 21వ రోజుకు చేరింది. ఈ నేపథ్యంలో భారాస నాయకులతో కలిసి మాజీ మంత్రి జోగు రామన్న దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. నాయకులు యాసం నర్సింగరావు, అలాల్ అజయ్, మెట్టు ప్రహ్లాద్, దాసరి రమేష్, దేవన్న, అఖిలేష్, పురుషోత్తం, అశోక్‌స్వామి, సలీం, ఈశ్వర్‌దాస్, అప్క గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రిలే దీక్షల్లో మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

రైతు బీమా ప్రీమియం చెల్లించండి

బజార్‌హత్నూర్, న్యూస్‌టుడే: రైతుబీమా ప్రీమియం చెల్లించి పథకాన్ని కొనసాగించాలని రైతు స్వరాజ్య వేదిక అధ్యక్షుడు సంగెపు బొర్రన్న అన్నారు. ఆగస్టు 13వ తేదీన చెల్లించాల్సిన బీమాను చెల్లించలేదన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో సుమారు 50 మంది రైతులు చనిపోయారన్నారు. పథకం అమల్లో జాప్యం ఏర్పడిందన్నారు. ప్రీమియం చెల్లించి రైతులను ఆదుకోవాలన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

జైనథ్: భోరజ్ మండలం పెండల్వాడ విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ డి.మోహన్ ప్రసాద్ తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

అదనపు ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

ఇచ్చోడ, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఉన్న ఆధార్ సెంటర్‌కు సేవలు పొందేందుకు ప్రజలు రోజూ భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. రోజుకు 25 మందికి మాత్రమే ఆధార్ సేవలు అందుతున్నాయి. పరిమిత సంఖ్యలోనే టోకెన్లు ఇవ్వడంతో రోజు పలువురు నిరాశతో వెనుదిరగాల్సి వస్తోంది. ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

తోటి సభ్యురాలికి ఆర్థిక చేయూత

భీంపూర్, న్యూస్‌టుడే: తమ సంఘంలో కష్టాల్లో ఉన్న సభ్యురాలికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు అంతర్గాం గ్రామ సమాఖ్య సభ్యులు. శనివారం సర్పంచి రాకేశ్ యాదవ్ చేతుల మీదుగా వరలక్ష్మి సంఘ సభ్యురాలు ఆనంది రేవతికి ఇందిరా మహిళాశక్తి కింద గొర్రెల యూనిట్ ఏర్పాటుకు రూ.2 లక్షల చెక్కును ఇప్పించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ ఎస్.భీంరావ్, వీఓ అధ్యక్షురాలు రొక్కం పార్వతి, వీఓఏ రజిత, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

వాయిదా పడేలా అధికార పక్షం..

కోఆప్షన్ ఎన్నిక జరిగేలా విపక్షం

ఆదిలాబాద్ పట్టణం, న్యూస్‌టుడే

పేరుకు మున్సిపల్ కోఆప్షన్ ఎన్నిక అయినా రాజకీయ పార్టీల నేతలకు ఇది ప్రతిష్ఠాత్మకంగా మారడంతోనే కొన్నిరోజుల నుంచి ఎత్తుగడలు మొదలయ్యాయి. మెజార్టీ ఉండటంతో పాటు ఎలాగైనా పైచేయి సాధించవచ్చని భాజపా భరోసాతో ఉండగా ఈసారి సైతం ఎలాగైనా వాయిదా వేసేలా కూటమి నేతలు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి సైతం రంగంలోకి దిగడంతో ఎన్నిక వేడి పుట్టిస్తోంది.

భారీ డిమాండ్..

కాంగ్రెస్, భారాస, ఎంఐఎం కూటమిగా ఏర్పడిన విషయం తెలిసిందే. ఈ నెల 31వ తేదీన జరిగే ప్రత్యేక సమావేశంపై భారాస జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న, పురపాలక అధ్యక్షురాలు బండారి అనూష, కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కంది శ్రీనివాసరెడ్డి, ఎంఐఎం నేతలు సమాలోచనలు చేస్తున్నారు. 24 మంది సంఖ్యా బలం ఉండటంతో మెజార్టీ కావాలంటే ఇద్దరి మద్దతు కోసం ఎదుటి పక్షంలోని ఇద్దరు కౌన్సిలర్లకు తొలుత గాలం వేసే ప్రయత్నం చేశారు. ఒకరు రూ.15 లక్షలు, మరొకరు రూ.10లక్షలు డిమాండ్ చేయడంతో కాస్త వెనక్కి తగ్గినట్లు కూటమి వర్గాల సమాచారం. ఒకవేళ సరిపడా మెజార్టీ వస్తే ఎన్నికవైపు వెళ్లాలని ఆలోచనలో ఉన్నారు. అనుకూల పరిస్థితులు లేకపోవడంతో గతంలో మాదిరి ఏదో విధంగా ఎన్నిక వాయిదా వేయాలని ఎత్తుగడ వేస్తున్నట్లు ఆయా పార్టీ వర్గాల సమాచారం. దీని కోసమే ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డితో స్థానిక కాంగ్రెస్, భారాస నేతలు మాట్లాడినట్లు తెలిసింది. అక్కడి నుంచి అధికారులకు వెనువెంటనే సూచనలు వచ్చాయని చెబుతున్నారు. ఈసారి వ్యక్తిగతంగా అజెండా ప్రతి ఇచ్చి ఫొటో దిగడంతో పాటు రిజిస్టర్ పోస్టుల్లోనూ అజెండా పంపిణీ చేయడంతో అందరికీ చేరాయి. దీంతోనే కూటమి వాయిదా వ్యూహంపై ఆసక్తి రేపుతోంది.

గెలుపుపై భాజపా భరోసా

21 మంది కౌన్సిలర్లున్న భాజపాకు మద్దతుగా నలుగురు స్వతంత్రుల్లో ముగ్గురు శిబిరానికి వెళ్లారు. మరొకరు మద్దతు ఉన్నారని చెబుతున్నారు. ఇద్దరు ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. మొత్తం 51లో 27 మంది బలం ఉండగా అదనంగా కాంగ్రెస్, భారాసలోని మరికొందరికి సైతం గాలం వేస్తున్నారు. దీంతోనే భాజపా ధీమాగా ఉంది. ఆ పార్టీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సమావేశం వాయిదా పడకుండా జిల్లా అధికారులతోనూ పలుమార్లు మాట్లాడారు. భాజపా కౌన్సిలర్లు సైతం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించడంతో సమావేశం సాఫీగా జరుగుతుందని భరోసాతో ఉన్నారు.

అద్దాలు ఇచ్చి.. అక్షరాలు చదివించి

విద్యార్థుల కంటి సమస్యలను దూరం చేసే దిశగా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కళ్లద్దాల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ రాజర్షిషా శనివారం ఆదిలాబాద్ పట్టణం భుక్తాపూర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. విద్యార్థికి కళ్లద్దాలు ఇచ్చి ఓ కాగితం ఇచ్చి చదవమని పురమాయించి ఎలా కనిపిస్తుందని ఆరా తీశారు. మునపటి కంటే బాగా కనిపిస్తుందని ఆ విద్యార్థి చెప్పడంతో కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించారు. పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని చెప్పారు. డీఈవో మాధవి, కౌన్సిలరు ప్రకాష్, డీఎంహెచ్ఓ సాధన, శ్రీనివాస్, హెచ్ఎం రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే-కలెక్టరేట్**

హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ

బోథ్: బోథ్ మైసమ్మ కాలనీలోని కేదార్‌నాథ్ శివాలయం వద్ద శనివారం హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపనకు ఆలయ కమిటీ సభ్యులు భూమిపూజ నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు నారాయణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బారులు తీరి.. ధ్రువీకరణ పత్రాలు సమర్పించి

ఇంద్రవెల్లి, న్యూస్‌టుడే: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సర్వేలో ఎన్యూమరేషన్ ఫారాల్లో ఓటర్ల తప్పులు, డబుల్ ఓటర్లను ఎన్నికల సంఘం గుర్తించి వారికి నోటీసులు జారీ చేసింది. ఇంద్రవెల్లి మండలంలోని ఈశ్వర్‌నగర్, ఇంద్రవెల్లి గ్రామ పంచాయతీల్లోని సుమారు 300పైగా ఓటర్లు శనివారం తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని, ఎన్నికల సంఘం ఇచ్చిన నోటీసులకు జవాబులిచ్చారు. మరోసారి ఎన్యూమరేషన్లను బీఎల్‌వోల ద్వారా నమోదు చేసుకున్నారు. నోటీసులు జారీ అయిన ఓటర్లు 12 రకాల ధ్రువీకరణ పత్రాలతో 3 లేదా నాలుగు రకాల పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని తహసీల్దార్ ప్రవీణ్ తెలిపారు.

ఓటర్ల వివరాలను ఎన్యూమరేషన్ చేసుకుంటున్న బీఎల్‌వోలు, రెవెన్యూ శాఖ అధికారులు

సిరికొండలో...

సిరికొండ: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సర్వేలో ఎన్యూమరేషన్ ఫారాల్లో ఓటర్ల తప్పులు, డబుల్ ఓటర్లను ఎన్నికల సంఘం గుర్తించి వారికి నోటీసులు జారీ చేసింది. సిరికొండ మండలంలోని రిమ్మ, పోచంపల్లి, వాయిపేట్, కన్నాపూర్, రాంపూర్(బి)గ్రామ పంచాయతీల్లోని 200 మందికిపైగా ఓటర్లు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని, నోటీసులకు జవాబులిచ్చి, మరోసారి ఎన్యూమరేషన్‌లను బీఎల్ఓల ద్వారా నమోదు చేసుకున్నారు.

'హక్కులు సాధించే వరకు పోరాడుతాం'

ఇంద్రవెల్లి, న్యూస్‌టుడే: సెప్టెంబర్ 7, 16, 21, 28 తేదీల్లో ఏటూరు నాగారం, ఉట్నూరు, భద్రాచలం, మన్ననూరులలోని కార్యాలయాలకు ఆదివాసీలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఆదివాసీ మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్ పిలుపు నిచ్చారు. ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద ఆదివాసీ మార్చ్‌కు కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను శనివారం విడుదల చేసి మాట్లాడారు. వలస లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని, ఆదివాసీలపై అటవీ శాఖ దాడులను అరికట్టాలని, ఏజెన్సీ డీఎస్సీ పోలీస్ కానిస్టేబుల్ 75శాతం ఉద్యోగాలు ఏజెన్సీ అభ్యర్థులకు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తుడుందెబ్బ జాతీయ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు బాపురావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాదిరావు, చిత్రు, కొలాం ఐక్య వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జైరాం, రగల్ జెండా కమిటీ అధ్యక్షుడు నాగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతులను ఆవిష్కరిస్తున్న తుడుం దెబ్బ నాయకులు

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో భక్తిభావం

బోథ్, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణతో గ్రామాల్లోని యువతలో భక్తిభావం పెంపొందుతుందని ఎంపీ గోడం నగేశ్ అన్నారు. బోథ్ మండలంలోని కన్నుట్లలో నిర్వహిస్తున్న అఖండజ్యోతి కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని, సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.30 లక్షలు, ఆలయంలో షెడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేశారన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో కలిసి నృత్యం చేశారు. కార్యక్రమంలో సర్పంచి అనిత, పీఏసీఎస్ ఛైర్మన్ కదం ప్రశాంత్, మండల అధ్యక్షుడు రవీందర్, భాజపా నాయకులు రాజు, జి.వి.రమణ, రాజేశ్వర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కన్నుట్లలో భక్తులతో కలిసి నృత్యం చేస్తున్న ఎంపీ గోడం నగేశ్

అభ్యసన సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యాల పెంపునకు ప్రతి ఉపాధ్యాయుడు కృషిచేయాలని కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. శనివారం టీటీడీసీలో జిల్లాస్థాయి ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమ అమలుపై సమీక్షించారు. తెలుగు, గణితం, ఇంగ్లిషు విషయాల్లో విద్యార్థులు సాధిస్తున్న ప్రగతిని, వివిధ గ్రేడ్‌ల వారీగా వారి అభ్యసన స్థాయిలపై ఆరా తీశారు. ఉపాధ్యాయుల సృజనాత్మకతకు పదును పెట్టేలా సెప్టెంబరు 15 నుంచి 19వ తేదీ వరకు మండలస్థాయిలో, 22వ తేదీన జిల్లాస్థాయి టీఎల్ఎం మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు నెలలో ఉత్తమ బోధన సామర్థ్యాల ప్రదర్శనకు బోథ్ మండలం కాంటేగాం ఎంపీపీఎస్ హెచ్ఎం గోవింద్‌కు ప్రశంసాపత్రం ఇచ్చి అభినందించారు. ఎఫ్ఎల్ఎన్ కాలసూచీని ఆవిష్కరించారు. డీఈఓ మాధవి, ఏఎంఓ లక్ష్మణ్, ఎంఈఓలు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

ఉట్నూరు, న్యూస్‌టుడే : విఖ్యాత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా శనివారం ఉట్నూరు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే వెడ్మబొజ్జు, ఐటీడీఏ పీవో మంద మకరందులు హాజరై క్రీడాజ్యోతిని వెలిగించి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి క్రీడలను ప్రోత్సహిస్తున్నారన్నారు. రూ.4లక్షల విలువైన క్రీడా పరికరాలను విద్యార్థులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. డీడీ ప్రేమకళ, ఉప విద్యాధికారి గోడం చందన్, ఏపీవో జనరల్ వసంత్‌రావు, ఏపీవో పీవీటీజీ ఆత్రం భాస్కర్, జాదవ్, ఐటీడీఏ క్రీడాధికారి పార్థసారథి, ఈఈ తానాజీ, ఏసీఎంవో జగన్, హెచ్ఎం ఉత్తం, పీడీలు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెడ్మబొజ్జు, ఐటీడీఏ పీవో మంద మకరందు, చిత్రంలో అధికారులు

ఆదిలాబాద్ గ్రామీణం: క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉందని, శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ప్రిన్సిపల్ అనిల్, వైస్ ప్రిన్సిపల్ దీక్షిత్, అధ్యాపకులు పాల్గొన్నారు.

అందుకున్న హాకీ స్టిక్‌లతో విద్యార్థులు

హాకీ స్టిక్‌ల అందజేత

ఆదిలాబాద్ క్రీడావిభాగం: జిల్లా కేంద్రంలోని మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ ఇండియా హాకీ సెంటర్‌లో శనివారం సాయంత్రం స్నేహపూర్వక హాకీ మ్యాచ్ నిర్వహించారు. అంతకుముందు విద్యార్థులకు హాకీ స్టిక్‌లు అందజేశారు.

బజార్‌హత్నూం, బోథ్ : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జాతర్ల ఆదర్శ క్రీడా పాఠశాలలో, బోథ్‌లోని వాగ్దేవి జూనియర్, డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు.

మాజీ మంత్రి కొట్నాక భీంరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

మాజీ మంత్రి కొట్నాక భీంరావుకు ఘన నివాళులు

ఉట్నూరు గ్రామీణం, న్యూస్‌టుడు : ఆదివాసీ తొలి పట్టభద్రుడు మాజీ గిరిజన శాఖ మంత్రి స్వర్గీయ కొట్నాక భీంరావు వర్ధంతిని శనివారం ఉట్నూరులో ఘనంగా నిర్వహించారు. ఉట్నూరు ఐటీడీఏ సమీపంలో కొట్నాక భీంరావు చౌక్‌లో మాజీ మంత్రి కొట్నాక భీంరావు వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఆయన కుటుంబ సభ్యులతో కలిసి జెండా ఎగరవేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రమేశ్, కృష్ణ, ఆశారెడ్డి, ఎస్పీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారికంగా ఫూలాజీబాబా జయంత్యుత్సవం

ఉట్నూరు, న్యూస్‌టుడే : ఆధ్యాత్మిక గురువు సద్గురు ఫూలాజీ బాబా జయంత్యుత్సవాన్ని ఆదివారం ఉదయం 10 గంటలకు కుమురం భీం జిల్లా జైనూరు మండలం పాట్నాపూర్ ధ్యాన మందిరంలో అధికారికంగా నిర్వహించనున్నట్లు ఆదివాసీ ఆంధ్ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ముఖాడే విష్ణు, కే.మారుతి, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉత్తమ్ ముఖాడేలు తెలిపారు. శనివారం ఉట్నూరులో ఐటీడీఏ పీవో మంద మకరందను కలిసి జయంతి వేడుకలకు ఆహ్వానించారు. ఉత్సవాలకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. ఆ సంఘం పెద్దలు సంతోష్, మాధవ్, ఆత్మారామ్, గజానంద్, సంగీత, జోత్స్న, విజయమాల తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతులను ఆవిష్కరిస్తున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉత్తమ్, ఆదివాసీ ఆంధ్ సంఘం పెద్దలు

సొంత ఎజెండాతో పనిచేసే వారికి స్థానం లేదు

ఆదిలాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీలో సొంత ఎజెండాతో పని చేసే వారికి స్థానం లేదని, అందరూ ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాలను పాటించాల్సిందేనని డీసీసీ అధ్యక్షుడు నరేశ్ జాదవ్ అన్నారు. శనివారం పట్టణంలోని ఓ గార్డెన్‌లో పార్టీ ముఖ్య నాయకులు, బీఎల్‌ఏ-2లకు సర్‌పై రెండో దశ సమావేశం నిర్వహించారు. సర్ కో-ఆర్డినేటర్ కొట్నాక తిరుపతితో కలిసి దిశానిర్దేశం చేశారు. కేంద్రంలో రాహుల్‌గాంధీ ప్రధానిగా, రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలన్న లక్ష్యంతోనే పనిచేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో భాజపాను ఎదుర్కోవాలంటే పార్టీ శ్రేణులందరూ విభేదాలు పక్కన పెట్టాలన్నారు. కష్టకాలంలో పని చేసిన కార్యకర్తలకు గౌరవం లభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అర్హులైన ఓటర్లను కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ బి.శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపీ సోయం బాపురావు, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మల్లెపూల నర్సయ్య, అడ్డి భోజారెడ్డి, సాజిద్‌ఖాన్, అల్లూరి సంజీవరెడ్డి, గిమ్మ సంతోష్, సత్యనారాయణ, అశోక్‌రెడ్డి, సత్యవతి కోటేశ్, గుడిపెల్లి నగేష్, బండారి సతీష్, బాబన్న, శంతన్‌రావు, సాయిచరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు నరేశ్ జాదవ్

నినాదాలిస్తున్న పీఆర్టీయూ-టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అజయ్ కుమార్, జిల్లా నాయకులు

పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

ఉట్నూరు, న్యూస్‌టుడే : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు ఈ సర్కారుకు పట్టవా అని పీఆర్టీయూ-టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పవార్ అజయ్ కుమార్ విమర్శించారు. శనివారం ఉట్నూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలని, సీఆర్టీలకు పే స్కేల్‌ను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబరు-1వ తేదీన 'చలో హైదరాబాద్' పేరిట ఇందిరా పార్క్ వద్ద మహాధర్నాను నిర్వహిస్తున్నామన్నారు. సంఘం జిల్లా నాయకులు దిలేష్ చౌహాన్, దత్తారామ్, నిరూప్‌నాయక్, జవీందర్, సిడం రాంచందర్, రవీందర్, శ్రీనివాస్, భీంరావు, విఠల్, లాల్‌సింగ్‌లు పాల్గొన్నారు.

ఏజెన్సీ నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించండి

ఉట్నూరు: ఏజెన్సీ ప్రాంత నిరుద్యోగ గిరిజన యువకులు ఎదుర్కొంటున్న ఉద్యోగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమేశ్ జాదవ్ అన్నారు. శనివారం ఉట్నూరులో ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏజెన్సీలోని స్థానిక గిరిజన యువతకు న్యాయం చేయాలంటే వెంటనే ఉద్యోగ, ఉపాధి కల్పనలో 75శాతం రిజర్వేషన్లు వారికి కల్పించాలని డిమాండ్ చేశారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి నా క్లైంట్ అయిన కర్ర సాయి మాధురిరెడ్డి, W/o. కర్ర రాజశేఖర్‌రెడ్డి, వయస్సు 40 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, ప్రస్తుత నివాసము ఇంటి నెంబర్ 01-01-32, మెయిన్ రోడ్, జమ్మికుంట, జిల్లా కరీంనగర్, మరి వారి మైనర్ కుమారుడు కుమార్తె అయిన శ్రీ కర్ర సాయి సుశాంత్‌రెడ్డి, మరియు కర్ర మోక్షిత్‌రెడ్డి, మైనర్లు అయినందున సంరక్షకురాలు అయిన కర్ర సాయి మాధురిరెడ్డి గార్ల ఆదేశానుసారంతో సాధారణ ప్రజానీకానికి తెలియపరచునది ఏమనగా!

కర్ర రాజశేఖర్‌రెడ్డి, కర్ర మల్లికార్జున్‌రెడ్డి, లోక స్వరూప రాణి మరియు నా క్లైంట్లు అనగా కర్ర రాజశేఖర్‌రెడ్డి గారి భార్య కుమారుడు మరియు కుమార్తె హిందు అవిభాజ్య ఉమ్మడి కుటుంబ సభ్యులు. ఇట్టి ఉమ్మడి కుటుంబ మరియు వంశపారంపర్య ఆస్తులు అయిన అనగా, 1. వ్యవసాయ భూమి సర్వే నెంబర్ 26/2 విస్తీర్ణం Ac. 0-05 గుంటలు, కిష్టాపూర్ గ్రామం, మండలం జైపూర్, జిల్లా మంచిర్యాల్, 2. వ్యవసాయ మరియు ఇంటి నివాస స్థలం సర్వే నెంబర్ 470/2, విస్తీర్ణం Ac. 0-29 గుంటలు అందులో Ac. 00-03 గుంటలు విస్తీర్ణం గల ఇల్లు ఇంటి నెంబరు 05-79 బోయవాడ ఉట్నూర్, జిల్లా ఆదిలాబాద్.

ఇట్టి ఆస్తులపై నా క్లైంట్లు వారి వాటా నిమిత్తమై గౌరవ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, చెన్నూరు నందు దావా OS. 53/2026 దాఖలు చేసి ఉన్నారు మరియు పై ఆస్తులపై కేసు పెండింగ్ కాలములో ఎలాంటి లావాదేవీలు జరపకుండా (సేల్, గిఫ్ట్, మార్ట్‌గేజ్, మరియు ఇతర). IA. 184/2026 ఇంజంక్షన్ పిటిషన్ దాఖలు చేసి యున్నారు. ఇట్టి కేసు విచారణ తేది: 13-10-26 రోజున గౌరవ కోర్టు నందు ఉన్నది. కావున సాధారణ ప్రజానీకానికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియపరచునది ఏమనగా! పై దావ ఆస్తులు విషయంలో సాధారణ ప్రజానీకానికి ఎలాంటి లావాదేవీలు జరుపరాదని మరియు ఇందుకు విరుద్ధముగా ఏదైనా లావాదేవీ జరిగిన కొనుగోలుదారుకు ఎలాంటి హక్కు సంక్రమించవు మరియు నా క్లయింట్లైన తీసుకోబోయే చట్టపరమైన చర్యలకు బాధ్యులవుదురని ఈ బహిరంగ ప్రకటన ద్వారా హెచ్చరించడమైనది.

తేది: 29-08-2026

సం/-, వొడ్నాల సత్యనారాయణ,
నిలరపు సామ్యూల్, దుర్గం రమేష్,
పూదరి శ్రీకర్, గడ్డం సత్యరాజ్,
న్యాయవాదులు, మంచిర్యాల. Cell: 9849652083.
Council For Petitioners

KVB Karur Vysya Bank Smart way to bank

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

అసెట్ రికవరి బ్రాంచి, నెం. 5-8-356 టు 362, III ఫ్లోర్, చిరాగ్ అలి లేన్, అబిడ్స్, హైదరాబాద్ - 500001, తెలంగాణ.

SNRR-SARFAESI యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(8)తో చదువుకోవల్సిన రూల్ 6(2) లేదా 8(6) కింద చర/స్థిరాస్తుల అమ్మకం కొరకు పార్టీలకు పంపే 30 రోజుల ముందస్తు విక్రయ నోటీసు.

టు,
1) **మెసర్స్ సుచిత్ర ట్రేడర్స్ కమిషన్ ఏజెంట్,** ప్రాతినిధ్యం వహిస్తున్న దాని యజమాని **శ్రీ గణేష్ తాటికొండవార్,** నివాసం: డి.నెం.105, తలమడుగు విద్యానగర్, ఆదిలాబాద్-504001, తెలంగాణ (రుణగ్రహీత). 2) **శ్రీ గణేష్ తాటికొండవార్, తండ్రి: నారాయణ తాటికొండవార్,** నివాసం: 7-7-441/23, విద్యానగర్, ఆదిలాబాద్-504001, తెలంగాణ **(యజమాని/ హామీదారు/ తనఖారుణగ్రస్తులు). 3) శ్రీమతి మౌనిక తాటికొండవార్, భర్త: శ్రీ గణేష్ తాటికొండవార్,** నివాసం: 7-7-441/23, విద్యానగర్, ఆదిలాబాద్-504001, తెలంగాణ **(హామీదారు/ తనఖారుణగ్రస్తులు).**

డియర్ సర్/మేడం,

విషయం: 1) మెసర్స్ సుచిత్ర ట్రేడర్స్ కమిషన్ ఏజెంట్: 2) శ్రీ గణేష్ తాటికొండవార్: 3) శ్రీమతి మౌనిక తాటికొండవార్–సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్) 2002లోని రూల్ 6(2) మరియు 8(6) కింద బ్యాంకు వారు స్వాధీనం చేసుకొన్న హామీగా ఉంచబడిన స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు-SARFAESI చట్టం 2002లోని సెక్షను 13(8) ప్రకారం ఆస్తులను విడిపించుకొనుటకు మీకు గల హక్కు గురించి సమాచారం.

ది కరూర్ వైశ్యా బ్యాంకు లిమిటెడ్, అసెట్ రికవరీ బ్రాంచి అధీకృత అధికారి అయిన దిగువసంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రి కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ది యాక్ట్) యొక్క సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, **డిమాండు నోటీసు తేది 20.12.2025ను** చట్టంలోని సెక్షను 13(2) ప్రకారం నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ 26,89,979/- (ఇరవై ఆరు లక్షల ఎనభై తొమ్మిది వేల తొమ్మిది వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే)**లను మరియు దానిపై వర్తించు వెడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో సహా నోటీసు అందిన తేది నుంచి 60 రోజులలోగా చెల్లించాలని జారీ చేసారు.

మీరు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలం అయినందున, సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8/9తో కలిపి చదువుకొవలసిన చట్టంలోని సెక్షను 13(4) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, 27 ఫిబ్రవరి 2026న షెడ్యూలులో తెలిపిన ఆస్తులను దిగువ సంతకందారు స్వాధీనం చేసుకొన్నారు మరియు అది ది ఇండియన్ మెయిల్ (ఇంగ్లీష్) మరియు మన తెలంగాణ (తెలుగు) వార్తాపత్రికలలో 03.03.2026న ప్రచురించబడినది.

షెడ్యూలులోని చర/స్థిర సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకొన్న తరువాత, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 6(1) మరియు 8(5) లో తెలిపిన విధానాలలో దేనిని అయినా అనుసరిస్తూ, దిగువ సంతకందారు ఆస్తులను విక్రయించుటకు ప్రతిపాదిస్తున్నారు.

a) హామీగా గల ఆస్తులతో లావాదేవీలు జరుపుట లేదా అటువంటి ఆస్తులను కొనడంలో ఆసక్తి గల పార్టీల నుంచి కొటేషన్లను పొందడం ద్వారా లేదా
b) ప్రజలనుంచి టెండర్లను కోరడం ద్వారా లేదా
c) బహిరంగవేలం/ఇ-వేలం జరుపుట ద్వారా లేదా d) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

దిగువ సంతకందారు రూల్ 6(2) మరియు 8(6) ప్రకారం మీకు 30 రోజుల నోటీసు అందచేస్తున్నారు మరియు SARFAESI చట్టం 2002లోని సెక్షను 13 యొక్క సబ్‌సెక్షను (8) లోని నిబంధనలను హామీగా ఉంచబడిన స్థిరాస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి గమనించాల్సిందిగా కోరుతున్నారు. మీ తక్షణ పరిశీలన కొరకు సెక్షనులోని నిబంధనలు దిగువ ఇవ్వబడినవి. "సెక్షను 13 సెక్యూరిటి ఇంటరెస్ట్ యొక్క అమలు...

(8) హామీగా ఉంచబడిన ఆస్తులను లీజు, అసైన్‌మెంట్ లేదా విక్రయం ద్వారా బదిలీ కొరకు ప్రైవేటు ఒప్పందం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండరును కోరుట లేదా బహిరంగ వేలం కొరకు ప్రకటన తేది ప్రచురించుటకు ముందు ఏ సమయంలో అయినా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు వారికి అయిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా మొత్తం బకాయిలను సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లిస్తే, -
i) సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా లీజు అసైన్‌మెంట్ లేదా విక్రయం ద్వారా హామీగా ఉంచబడిన ఆస్తులు బదిలీ చేయబడవు మరియు
ii) ఆ సబ్‌సెక్షన్ క్రింద ఆ మొత్తాన్ని చెల్లించుటకు ముందే, సెక్యూర్డ్ క్రెడిటార్‌చే లీజు లేదా అసైన్‌మెంట్ లేదా విక్రయం ద్వారా ఆస్తులను బదిలీ చేసేందుకు ఏ చర్య అయినా చేపడితే, హామీగా ఉంచబడిన ఆస్తులను లీజు లేదా అసైన్‌మెంట్ లేదా విక్రయం ద్వారా బదిలీ చేసేందుకు సెక్యూర్డ్ క్రెడిటార్‌చే మరే తదుపరి చర్య తీసుకోబడదు.

పై వాటి దృష్ట్యా, దిగువ తెలిపిన పూర్తి బకాయిలను భవిష్యత్ వడ్డీ, అన్ని వ్యయాలు మరియు ఛార్జీలతో సహా ఈ నోటీసు అందుకొన్న తేది నుంచి 30 రోజుల్లోగా చెల్లించాల్సిందిగా మీకు సలహా ఇవ్వబడుచున్నది. లేని ఎడల సంబంధితులందరికి పూర్తి ప్రయోజనం కలిగే విధంగా, పైన తెలిపిన విధానాలలో దేనినైనా పాటిస్తూ, హామీగా ఉంచిన చర/స్థిర ఆస్తులను విక్రయించు స్వేచ్ఛను దిగువ సంతకందారు కలిగి ఉన్నారు.

చెల్లించవల్సిన బకాయిల వివరాలు:

క్రమ సంఖ్య	రుణ సౌకర్య స్వభావం	ఖాతా నెంబరు	31-7-2026 నాటికి బకాయిలు
1	ఎస్ఒడి రియల్ ఎస్టేట్	1459280000001774	రూ.29,92,306/-

హామీగల చర/స్థిరాస్తులు షెడ్యూలు:

హామీదారు శ్రీ తాటికొండవార్ గణేశ్ మరియు శ్రీమతి తాటికొండవార్ మౌనిక యొక్క తనఖాపెట్టబడిన ఆస్తి వివరాలు: డాక్యుమెంట్ నెం.7342/2021 అండ్ ఎంఒడి నెం.961/23 ద్వారా శ్రీ తాటికొండవార్ గణేశ్ మరియు శ్రీమతి తాటికొండవార్ మౌనిక పేరిట, ఆదిలాబాద్ జిల్లా, ఆదిలాబాద్ సబ్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా అధికార పరిధిలో, మున్సిపాలిటీ క్రింద, ఆదిలాబాద్, భుక్తాపూర్, బ్లాక్ నెం.7, వార్డు నెం.6 వద్ద సర్వే నెం.21, అసెస్మెంట్ నెం.లు 1094014047 మరియు 1094014048లో మంగళూర్ టైల్స్ 468 చ.అ.లు మరియు 180 చ.అ. ఆర్‌సిసి పైకప్పు నిర్మిత విస్తీర్ణం, 1450 చ.అ.లు లేదా 161.13 చ.గ. లేదా 134.13 చ.మీ. విస్తీర్ణంగల, ఎం.పి.ఎల్ డోర్ నెం.6-7-67/1 మరియు 6-7-67/2తో నిర్మించబడిన నివాస ఇల్లు యావత్తు. **సరిహద్దులు: డాక్యుమెంట్ ప్రకారం: ఉత్తరం:** సాయిరాం భూమి, **దక్షిణం:** 30' వెడల్పు రోడ్డు, **తూర్పు:** 50' వెడల్పు రోడ్డు, **పడమర:** 20' వెడల్పు రోడ్డు.

గమనిక: ఖాతా నెం.లు 1459209000000013 మరియు 1459272000000022 ద్వారా పై నెం.2 మరియు 3 పేరిట రూ.8.00 లక్షల కెవిబి గ్రీన్ కార్డు మరియు రూ.17.25 లక్షల ఒడి కాన్ రుణానికి కూడా పై ఆస్తి అదనంగా చార్జి చేయబడినది.

SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(8)తో చదువుకోబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2) మరియు 8(6) క్రింద నోటీసుగా కూడా ఈ నోటీసును పరిగణించగలరు.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 19–08–2026

సం/– అధీకృత అధికారి,
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

(c) eenadu